

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 05-02-2026 పేజీలు : 16


## గుడుంబా పై స్పెషల్ డ్రైవ్



- 30 లీటర్ల గుడుంబా స్వాధీనం 12 మంది పై కేసులు నమోదు.
- గంజాయి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన.
- అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు.
- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ
- 30 మంది సిబ్బందితో నిర్బంధ తనిఖీలు
- జైనథ్ సిఐ జి శ్రావణ్

8 పేజీలో...

అభివృద్ధి కొనసాగాలంటే

## కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి



- వచ్చే బడ్జెట్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం..
- 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా నిధులు విడుదల
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదు బస్సులకు ఓనర్లను చేస్తాం
- బి ఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- మిర్యాలగూడ సభలో సి ఎం రేవంత్ రెడ్డి

17 పేజీలో...

ఎన్నికల చెక్పోస్ట్ నందు

## 28 లక్షలు స్వాధీనం


- రాంపూర్ ఎస్ఎస్టి తనిఖీల్లో లభ్యమైన నగదు.
- సరైన పత్రాలు లేకుండా మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్ కు వస్తున్న నగదు.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 , (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణం శివారు రాంపూర్ నందు ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ నందు తనిఖీలలో భాగంగా మహారాష్ట్ర బస్సులో వస్తున్న మహారాష్ట్ర ఉమార్కేడ్, ధానికి గ్రామానికి చెందిన సుభాష్ కేశవ్ జన్నావార్ అనే వ్యక్తి వద్ద ఎలాంటి సరైన ధ్రువపత్రాలు లేకుండా తరలుతున్న 28 లక్షల నగదు రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 24 గంటలు అప్రమత్తమై తనిఖీలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో డిప్యూటీ తహసిల్దార్ భూష మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అలియాబాద్‌లో

## కాంగ్రెస్ గర్జన...

- మంత్రి కోమటిరెడ్డి రోడ్‌షోకు ప్రజల వెల్లువ
- మున్సిపల్ ఎన్నికలు కాదు
- ప్రజా అనుకూల శక్తులకు, ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య పోరాటం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



12 పేజీలో...

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర): మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు

## మండలంలో పడకేసిన పెన్షన్ల పంపిణీ

- ఫిబ్రవరి వచ్చినా చేరని జనవరి 'పైసలు'
- మాత్రల కోసం అప్పులు.. తిండి కోసం తిప్పలు
- సాంకేతిక సాకులతో కాలయాపన చేస్తున్న అధికారులు



9 పేజీలో...

## ఆదమరిస్తే అంతే సంగతి

- శిథిలావస్థలో రక్షణ దిమ్మెల పరిస్థితి..!! ప్రమాదంలో ప్రయాణం
- పట్టించుకోని అధికారుల వైనం..?

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : ఆదమరిస్తే అంతే సంగతి – శిథిలావస్థలో ఆ వంతెన రక్షణ దిమ్మెల పరిస్థితి..!! ప్రమాదంలో ప్రయాణం – పట్టించుకోని సంబంధిత అధికారుల వైనం.. అన్నట్లుగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలో పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని వెల్లుళ్ళ గ్రామానికి వెళ్ళే రహదారిలో కాకతీయ





6 పేజీలో...

## బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

- ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్.......
- 19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యం
- జోస్యం చెప్పిన బాలరాజ్.......

14 పేజీలో...

# గాజుల సౌమ్య కుటుంబానికి పద్మశాలీ ఎంప్లాయిస్ అసోసియేషన్ చేయూత



నిజామాబాద్ ఫిబ్రవరి 04:( విజన్ ఆంధ్ర ) ఇటీవల మరణించిన పద్మశాలి కులానికి చెందిన గాజుల సౌమ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి పదివేల రూపాయల చిరు సహాయాన్ని పద్మశాలి వర్కింగ్ మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిజామాబాద్ తరఫున అందివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చౌకె వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆసమ్ నవీన్, కోశాధికారి బాస దేవిదాస్ మరియు చింత శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల కోసం మిషన్ భగీరథ కార్మికుల ఆందోళన..

**-ఐదు నెలల జీతాలు పెండింగ్.**

**-బతుకు బండి లాగ లేక భగీరథ కార్మికుల అగచాట్లు**

**- మిషన్ భగీరథ కార్మికులను పట్టించుకోని అధికారులు**



గాదిగూడ ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర):ఉమ్మడి మండలలైన నార్నూర్,గాదిగూడ మిషన్ భగీరథ కార్మికులు నెల తరబడి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నిరసనలు,నమ్మెలు చేపడుతున్నారు.బుధవారం పుస్సిగూడ పంపు హౌస్ లో మిషన్ భగీరథ కార్మికులు అపెక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంచార్జి ఏఈకి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికుల ఐదు నెలల బకాయిలు పెండింగ్ లో ఉండటంతో కుటుంబ పోషణ భారమై కొందరు ఆత్మ హత్యలకు పాల్పడిన సంఘటనలు చాలా ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు.రోజు వారి ఖర్చుల కోసం కూడా అప్పులు చేయాల్సి వస్తుందని అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ వేతనాల కోసం అధికారులను అడుగుతే ఇటు కాంట్రాక్టర్లు,అటు ప్రభుత్వము బాధ్యతలను ఒకరి పై ఒకరునెట్టుకోవడంతో కార్మికులు ఆందోళన చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఫిబ్రవరి పది లోగా జీతాలు చెల్లించక పోతే నార్నూర్,గాదిగూడ మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచే అవకాశం ఉందని హెచ్చరించారుఈ కార్యక్రమంలో కలవలే రాజేశ్వర్,జాదవ్ నాగేష్,వాగ్మరె శుభం,సంవిధాన, మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

# జాబ్ కార్డులు ఉన్న కూలీలందరు ఉపాధి హామీ పథకానికి సద్వినియోగం చేసుకోవాలి

### ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ శ్రీదేవి శంభు



గాదిగూడ,ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని ఆద్మీయాన్ గ్రామ పంచాయతీలో బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ కోరేంగా శ్రీదేవి శంభు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోరేంగా శ్రీదేవి మాట్లాడుతు కూలీలందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని,అర్హులైన ప్రతి కూలీకి పని కల్పించి,ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగిరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ రావు, ఉప సర్పంచ్,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అంకితమైన ఆదర్శవంతుడు నాగెల్ల దేవానంద్‌కు ఆత్మీయ సన్మానం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : డబ్బు ఉంటే చాలదు... మనసు ఉండాలి... ఆ మనసే గ్రామంగా మారితే, దేవానంద్ లాంటి వ్యక్తులు పుడతారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సమాజ సేవకులు నాగెల్ల దేవానంద్ ని గ్రామ నూతన కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కన్నీటి ఆనందంతో, గుండె నిండా అభిమానంతో ఆత్మీయంగా సన్మానించారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉపాధి కోసం ముంబయిలో నివసిస్తున్నప్పటికీ, తన ఊరిని ఒక్క రోజూ మరిచిపోని వ్యక్తి దేవానంద్. ఊరికి ఏ సమస్య వచ్చినా "ఇది నా బాధ్యత" అన్న భావంతో ముందుకు వచ్చి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచారు.గ్రామంలోని పాఠశాలలు, దేవాలయాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వైకుంఠ రథం, ఇంకా అన్నింటికంటే ముఖ్యంగా ఎన్నాళ్లుగానో గ్రామాన్ని వేధించిన తాగునీటి సమస్యను తీర్చడంలో ఆయన చేసిన సేవలు గ్రామస్తుల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేశాయి."మన ఊరికి దేవానంద్ ఉన్నారు" అన్న నమ్మకమే గ్రామస్తులకు పెద్ద ధైర్యంగా మారింది.ఇటీవల వ్యక్తిగత పనుల నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన దేవానంద్ గారిని, నూతన సర్పంచ్ పెంద్యాల మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎక్కల్ దేవి పర్శరాములు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మామిండ్ల లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ అంజలి కరుణాకర్, గ్రామ పెద్దలు పెంద్యాల నారాయణ రెడ్డి, ఇందెల భూమిరెడ్డి, సుతారి దేవయ్య, గంధం మల్లయ్య, కోరేపు దేవరాజు, దుర్గం సతీష్, చాకలి సతీష్, గ్రామ కార్యదర్శి రాజేశ్వర్ రావు, యువజనులు కలిసి ఆయన నివాసానికి వెళ్లి శాలువ కప్పి సన్మానించారు.ఆ సమయంలో మాటలకంటే కన్నుల్లో కనిపించిన ప్రేమే ఎక్కువగా మాట్లాడింది. ఈ సందర్భంగా సర్పంచ్ పెంద్యాల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "నాగెల్ల దేవానంద్ గారు డబ్బుతో కాదు... మనసుతో ఊరిని అభివృద్ధి చేసిన మనిషి. ఆయన సేవలు మాలాంటి యువతకు మార్గదర్శకం. ఇలాంటి సేవలు చేసే వ్యక్తులు ఉండటం మా ఊరికి గర్వకారణం" అని భావోద్వేగంగా తెలిపారు.గ్రామం కోసం తాను చేసిన సేవలకు గుర్తింపుగా గ్రామమే ఒక్కటై ఇచ్చిన ఈ సన్మానం, దేవానంద్ గారి జీవితానికి మాత్రమే కాదు... కొండాపూర్ గ్రామ చరిత్రకే ఒక గర్వభరితమైన ఘట్టంగా నిలిచింది అని అన్నారు.

# వృత్తి ధర్మం చాటిన కానిస్టేబుల్

**-పోగొట్టుకున్న పరుసును మహిళకు అదజేసిన కానిస్టేబుల్ వినోద్..**

**-పర్సులో రూ.20,000 నగదు, ఎటిఎం కార్డులు, గుర్తింపు కార్డులు ఉన్నాయి.**



కోదాద, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణంలో పోలీస్ స్టేషన్ ప్రక్కన పోలీసు అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ నందు ఈరోజు పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చిన పట్టణానికి చెందిన మహిళా బంక్ నందు పర్సును పోగొట్టుకున్న సంఘటన జరిగినది. పెట్రోల్ బంక్ నిర్వహణ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ వినోద్ కు ఈ పర్సు దొరకగా అందులో ఉన్న గుర్తింపు కార్డుల ఆధారంగా మహిళను గుర్తించారు. ఈ పర్సు పెట్రోల్ బంక్ ఇంచార్జి అధికారి ఆర్ఎఐ సాయిరాం ఆదేశాల మేరకు బాధితురాలికి అందజేయడం జరిగినది. పర్సులో 20 వేల రూపాయల నగదు ఏటీఎమ్ కార్డులు, గుర్తింపు కార్డులు ఉన్నాయి. వీటిని మహిళకు అందజేయడం జరిగినది. విధుల నిర్వహణలో వృత్తి ధర్మం, మానవతా దృక్పథం చాటిన కానిస్టేబుల్ వినోద్ ను స్థానిక పౌరులు, పోలీసు అధికారులు అభినందించారు.

# ముందస్తు అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: సీపీఎం ఆగ్రహం




గరిడేపల్లి, (ఫిబ్రవరి 5) విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, పోలీసులు ముందస్తు అరెస్టులకు దిగడంపై సీపీఎం నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బుధవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్యలను పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులపై నిరసన

ముఖ్యమంత్రి పర్యటన ఉందన్న సాకుతో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం దుర్మార్గమని సీపీఎం శ్రేణులు మండిపడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..

హక్కుల హరణ : ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తారనే భయంతోనే ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు.

అప్రజాస్వామికం: ఎన్నికల వేళ ప్రతిపక్ష గొంతు నొక్కడం సరికాదు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.

డిమాండ్ : అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని పాలన సాగించాలని చూడటం మానుకోవాలని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు

## 18వ వార్డులో సిపిఐ అభ్యర్థి ఈరవేన రేణుక,రవి విస్తృత ప్రచారం




మందమర్రి,ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) : మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో 18 వార్డు బిఆర్ఎస్,సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్థి ఈరవేన రేణుక,రవికుమార్ బుధవారం తమ వార్డులో విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ కంకికోడవలి, కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో బాల్క సుమన్ ప్రవేశపెట్టిన కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి,కాంగ్రెస్ బాకీ కరపత్రాలను వార్డు ప్రజలకు అందించి వివరించారు.అనంతరం రేణుక,రవికుమార్ మాట్లాడుతూ వార్డులో ఏ సమస్య వచ్చినా సొంతసమస్యగా భావించి పరిష్కరిస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు బీఆర్ఎస్,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో డిజిటల్ విద్యాబోధన,



నడిగూడెం ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల-2 నందు గణతంత్ర దినోత్సవం రోజున గ్రామానికి చెందిన జంపాల నిర్మల అందించిన స్మార్ట్ టీవీ ద్వారా ఈరోజు డిజిటల్ విద్యాబోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బుర్రి. శ్రీనివాసరావు మాట్లాడుతూ- డిజిటల్ విద్యా బోధన ద్వారా విద్యార్థులు క్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే దాత జంపాల నిర్మల తో పాటు, పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు,మాజీ సర్పంచ్ పసుపులేటి జనార్ధన్,గ్రామ పెద్దలు,యువకులు, తల్లిదండ్రులు,తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుజాత, వి.జ్యోతి, వై.వెంకన్న, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి ఎమ్మెల్యే వేముల వీరేశం

### - 2,9,10 వార్డులలో ఎన్నికల ప్రచారం



చిట్యాల ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) ; చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీలోని రెండవ వార్డు అభ్యర్థి జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, తొమ్మిదవ వార్డు అభ్యర్థి ఏర్పుల పరమేష్, పదో వార్డు అభ్యర్థి సిలావేరు శేఖర్ లకు మద్దతుగా వార్డులలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం.అనంతరం ఆయన మాట్లాడుతూ రెండవ వార్డులో అనేక సమస్యలున్నాయి వాటిని పరిష్కరించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనిని తెలిపారు ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తానని మురుగు కాలువల వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు సిసి రోడ్ల నిర్మాణ పనులు ఇప్పటికే చేపట్టామని పేర్కొన్నారు.తాను పేదల బాధలు తెలిసిన వ్యక్తినని మొదటి దఫలోని 3500 ఇండ్లను మంజూరు చేసి ప్రతి గ్రామానికి అందించాలని తెలిపారు.2014- 18 మధ్యకాలంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చిట్యాల పట్టణంలో 240 నిర్మాణం చేపట్టి ఈరోజు పూర్తి చేయడం జరిగింది. ఇల్లు లేని ప్రతి పేదవాడికి అందజేయడం జరుగుతుంది అని తెలిపారు గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. 9వ వార్డులో ఉన్న వైన్ షాప్ వల్ల స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ షాప్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళలు వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు,కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న,పాటి మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య,రెహమాన్,పృథ్వీ,ఎస్కే ఇబ్రహీం,కోనేటి కృష్ణ,పాటి దివాకర్ రెడ్డి,కొసనం అశోక్,ఎస్కే షరీఫ్,సల్ల రాజు,కళ్ళెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మేకల లింగస్వామి

### 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



చిట్యాల ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిదో వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల లింగస్వామి(యన్ టి ఆర్)ఆయనతోపాటు 50 మంది కార్యకర్తల పార్టీకి రాజీనామా చేసి బుధవారం నాడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన వారిలో దమ్మాల నరేందర్ రెడ్డి,మునుగోటి మహేష్ వెంకన్న,మచ్చగిరి,మధు,రవీంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,తిరుపతిరెడ్డి,రమణమ్మ,పుష్పమ్మ,అండాలు,ఉప్పమ్మ,శంకరమ్మ తదితరులు పార్టీలో చేరారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులుపోకల దేవదాన్,పాటి నర్సిరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ,కనుకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు,పాటి మాధవరెడ్డి, గుండబోయిన సైదులు,పిశాటి మాధవరెడ్డి,ఎర్పులు పరమేశ్, పాటి దివాకర్ రెడ్డి,కొసన అశోక్, అమ్మ రోజు మదన్,సల్ల రాజు,కళ్లెం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొనగట్టు శివాలయంలో భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు



చేవెళ్ల,ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని కొనగట్టు శివాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వేళ ఆలయంలో భక్తుల చే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రమేష్ యాదవ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**-రమేష్ యాదవ్ భౌతిక దేహానికి నివాళులర్పించి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**-ఆడబిడ్డల చదువులకు 75000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేసి మానవత్వం చాటుకున్న**

**-జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామ అభిమానులు**

కొల్లాపూర్ ఫిబ్రవరి 4 : (విజన్ ఆంధ్ర) : సమాజంలో జీవిస్తున్న మనిషి యొక్క నడవడిక మాట తీరు వ్యక్తి మంచితనమే వాళ్లు మరణించిన అనంతరం ఆ గ్రామ ప్రజలు వాళ్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు అభిమానులు వాళ్ల మంచితనం గురించి బహిరంగంగా చర్చించుకుంటారు.అయితే నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బుగ్గన యాదవ్ కు ముగ్గురు కుమార్ లు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం బుగ్గన యాదవ్ పక్షవాతం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో, కుటుంబ భారాన్ని ముగ్గురు కుమారులు మోస్తూ వస్తున్నారు. అయితే పెద్ద కుమారుడైన రమేష్ యాదవ్ అతని భార్యను తీసుకొని గత రెండు నెలల క్రితం జీవన ఉపాధి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లాడు. రెండు రోజుల క్రితం బిపి కారణంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి తుది శ్వాసను విడిచాడు. విషయం తెలుసుకున్న జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్నేహితులు, గ్రామస్తులు, రమేష్ యాదవ్ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు




మానవత్వంతో మృతుడి ఆడబిడ్డల చదువు కోసం 75000వేల రూపాయలను ఆర్థిక సహాయంగా రమేష్ కుటుంబ సభ్యుల సమక్షంలో గ్రామ పోస్ట్మాన్ కు ఆడబిడ్డల పేర్లు పై ఫిక్స్డ్ చేయాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. అలాగే మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రమేష్ యాదవ్ అభిమానులు మాట్లాడుతూ, బుగ్గన యాదవ్ కుటుంబం జటప్రోలు లో ఒక మంచితనానికి మారుపేరుగా జీవిస్తుందని అన్నారు. ఆ కుటుంబం పై ఉన్న మంచితనమే నేడు ఆ కుటుంబానికి ఇంతమంది అభిమానులు ఆదరణగా కలిసి రావడం జరిగిందని వాళ్ళు అన్నారు. అలాగే బుగ్గన్న యాదవ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ శ్రేణులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జటప్రోలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి గుండం విజయలక్ష్మి గోపాల్, గ్రామ ప్రస్తుత ఉపసర్పంచ్ పబ్బ ప్రమోద్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎస్.కె కాజా, తాజా మాజీ వార్డు మెంబర్లు, జటప్రోలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల వారధికి అశ్రునివాళి

## గురుకులాలకు తీరని లోటు -- చిట్యాల నరసింహులు

## టీఆర్జిపిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు అకాల మరణం

## శోకసముద్రంగా మారిన దుద్దెడ గ్రామం

## అంత్యక్రియల్లో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నాయకులు

ములుగు, ఫిబ్రవరి 4, 2026 (విజన్ ఆంధ్ర): : సిద్దిపేట జిల్లా దుద్దెడ గ్రామానికి చెందిన ప్రముఖ అంబేద్కర్ వాది, టీఆర్జిపిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నరసింహులు అకాల మరణం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ముఖ్యంగా గురుకులాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆయన తీరని లోటుగా మిగిలారని టీఆర్జిపిఏ వ్యవస్థాపకులు రేగుంట లింగన్న ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం దుద్దెడ గ్రామంలో నిర్వహించిన నరసింహులు అంత్యక్రియలకు రేగుంట లింగన్న హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశించిన సమానత్వం, విద్య అనే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు నరసింహులు జీవితాంతం అంకితభావంతో పనిచేశారని గుర్తు చేశారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలనే సంకల్పంతో గురుకులాల అభివృద్ధికి నిరంతరం శ్రమించారని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో తలెత్తే సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వ లక్షణం నరసింహులదని పేర్కొన్నారు. గురుకులాల తల్లిదండ్రులను ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు కమిటీలను ఏర్పాటు చేసి, ఒకే వేదికపై పోరాటానికి దారిచూపారని చెప్పారు.

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు విద్యార్థులకు సక్రమంగా చేరేలా పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు కొనసాగించిన



పోరాటశీలి ఆయనని కొనియాడారు.

నరసింహులు కడపటి శ్వాస వరకు గురుకులాల అభివృద్ధి గురించే ఆలోచిస్తూ, తల్లిదండ్రులను చైతన్యపరిచి, విద్యార్థుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అకాల మరణం గురుకులాల ఉద్యమానికి తీరని లోటని పలువురు నాయకులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జాన్ కుమార్, ప్రహ్లాద్, శ్రీరాముల వెంకటేష్, పోచన్న, సానాది నర్సింగరావు, సుంచు స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుమ్మ కృష్ణ, మహిళా అధ్యక్షురాలు భవాని, చిట్యాల ఎల్లం, కవిత రెడ్డి, రవి, దశరథం, ఆకారం శ్రీనివాస్, బాలకృష్ణ, రజిత, చిట్యాల స్వామి, లింగాల అర్జున్, కనకరాజు, దయాకర్, మహేందర్‌తో పాటు వివిధ గురుకులాల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరసింహులకు నివాళులర్పించారు.

# బూటకపు హామీలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది : షేక్ నయీమ్

## - హామీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మరిచారు : షేక్ నయీమ్

కోదాడ, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు వందలాది హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం కోదాడ పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలులో ఉన్న షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి పథకాల కింద రూ. 4,000 ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తు చేశారు. అలాగే చదువుకున్న విద్యార్థినులకు స్కూటీలు, వికలాంగుల పెన్షన్‌ను రూ. 3,000 నుంచి రూ. 6,000కు పెంచుతామని హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నయీమ్ అన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. 27వ వార్డులో మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్ నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్ గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా దయ్య రాజారాం నియామకం

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : మెట్ పల్లి పట్టణ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా దయ్య రాజారాం ను నియమిస్తూ తెలంగాణ లా సెక్రేటరీ పాపిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గతంలో కూడా దయ్య రాజారాం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా మెట్ పల్లిలో పనిచేశారు. ఈ మేరకు తన నియామక పత్రాన్ని మెట్ పల్లి మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్ కు అందజేశారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా దయ్య రాజారాం బాధ్యతలు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

# బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం

## -జనగణనలోనే కులగణన చేయాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

లికేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీ ప్రధానమంత్రి అని చెబుతూ బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి విమర్శించారు. బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025న కేంద్ర కేబినెట్ జనగణన లోనే కులగణన నిర్వహిస్తామని చెప్పి జనవరి 22న కేవలం జనగణన కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కులగణన జరిపి దేశానికే రోల్ మోడల్ గా నిల్చమని, కులాల వారిగా వాటాలు తేల్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించామని పేర్కొన్నారు. జనగణలో కేవలం ఎస్సీ ఎస్టీల జనగణ మాత్రమే చేస్తున్నారని అన్ని కులాలు, ఉప కులాల వారిగా నిర్ధారించి బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు, ప్రత్యేక రాయితీలు కల్పించే అవకాశం ఉంటుందని మేమెంతో మాకంతా నినాదాన్ని తుంగలో తొక్కి దొడ్డి దారిలో రాజ్యాధికారానికి దూరం చేస్తుందని విమర్శించారు.

రాష్ట్రంలోని బీసీ సంఘాలు బిజెపి ఎంపీలపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో చర్చ జరిపించే విధంగా ఒత్తిడిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అందూర్ గ్రామ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, నక్కలవాడ గ్రామ సర్పంచ్ అడప నవీన్ కుమార్, దన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, కుచలాపూర్ ఉపసర్పంచ్ సుద్దుల అరుణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, పన్నాల చమేందర్ రెడ్డి, కోలా ప్రశాంత్, తరుణ్, యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఉమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం ఈనెల 12న సమ్మె

## - ఎంపీఓకు వినతిపత్రం అందజేత

గరిడేపల్లి, ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును గరిడేపల్లి ఎంపీఓ ఇబ్రహీంకు బుధవారం సిఐటియు (సీఐటీయూ) నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని, వివాదాస్పద విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే, పేదల బతుకుదెరువుకు ఆధారమైన ఉపాధి హామీ పథకాన్ని 2025 చట్టం ప్రకారం పకడ్బందీగా కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాకూబ్, అమరవరపు శ్రావణ్, ఉపేందర్, రామారావు నాయక్, ఇషాక్, నవీన్, వీరబాబు, నాగరాజు, శేఖర్, మధు, వెంకటాచారి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మలా ఆలోచించే నాయకత్వం

## 11వ వార్డులో బీజేపీ అభ్యర్థి ద్వారక శ్రీదేవి

## నరేంద్ర మోడీ నాయకత్వంలో బండి సంజయ్ మార్గంలో

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): వేములవాడ పట్టణం 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ద్వారక శ్రీదేవి ఇంటింటా ప్రచారంతో ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు. ప్రతి ఇంటి ముంగిట నిలబడి వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, అభివృద్ధిపై తన స్పష్టమైన హామీలను వినిపించారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తానని భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమమే తన లక్ష్యం అని ద్వారక శ్రీదేవి స్పష్టం చేశారు. ఇంటింటా ప్రచారానికి మహిళలు, యువకులు, పెద్దలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ద్వారక శ్రీదేవి కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణతో గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన శ్రీదేవి ప్రజలే తన బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, వార్డు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న (ట్రాన్స్ జెండర్) నాగిళ్ల సుధాకర్

## -వార్డులో పుట్టిన ప్రతి అమ్మాయికి,పెళ్లి చేసే ప్రతి అమ్మాయికి 10వేలు ఇస్తానని హామీ

చిట్యాల ఫిబ్రవరి 4(విజన్ ఆంధ్ర) : చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికలలో మొదటిసారిగా ఒకటవ వార్డు అభ్యర్థిగా నాగిళ్ల సుధాకర్ (ట్రాన్స్ జెండర్) ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నారు. బుధవారం నాడు తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ ప్రచారంలో మంచి స్పందన వస్తుంది. ప్రజలు గత పాలకులతో విసుగు చెంది ఏ ఇంటికి వెళ్లిన కచ్చితంగా ఓటు వేస్తామని ఆశీర్వదిస్తున్నారు. ముఖ్యంగా ఒకటో వార్డులో డంపింగ్ యార్డ్ సమస్య, అలాగే వార్డులో ఇంకా వెయ్యాల్సినవి సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు చాలా సమస్యలు మిగిలిపోయి ఉన్నాయి కచ్చితంగా నేను గెలవగానే ఇవన్నీ పూర్తి చేస్తానని అన్నారు. అలాగే వార్డులో ఏ ఇంటిలో అమ్మాయి పుట్టిన పది వేలు, అలాగే వార్డులో అమ్మాయి పెళ్లి జరిగిన పది వేలు రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ నెరవేరాలంటే స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం:చిరుమర్తి లింగయ్య

## 3,6 వార్డులో ప్రచారం



చిట్యాల ఫిబ్రవరి 4(విజన్ ఆంధ్ర); చిట్యాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మూడవ వార్డు అభ్యర్థి శేపూరి జయమ్మ రవీందర్,ఆరో వార్డు అభ్యర్థి జడల సంతోషి ఆది మల్లయ్య లకు మద్దతుగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చిట్యాల పట్టణంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు రైతు బీమా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందినవి కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండాపోయి గత ప్రభుత్వంలో చేసినటువంటి పథకాలను కూడా గాలికి వదిలేసారని అన్నారు.మళ్లీ అన్ని పథకాలు ప్రజలకు అందాలన్నా పట్టణ అభివృద్ధి జరగాలన్న చిట్యాల పట్టణంలోని 12 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్ గెలిపించి మున్సిపాలిటీపై బి ఆర్ ఎస్ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య,బొబ్బిలి శివ శంకర్ రెడ్డి, బొలుగురి సైదులు,చిత్రగంటి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే నేల సారం, పర్యావరణ పరిరక్షణ

## గడ్డిపల్లి కేవీకేలో ఘనంగా రెండో రోజు 'కృషి సఖి' శిక్షణా కార్యక్రమం

గరిడేపల్లి, ఫిబ్రవరి 5 విజన్ ఆంధ్ర : ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా అటు భూమి ఆరోగ్యాన్ని, ఇటు వాతావరణంలోని మిత్ర పురుగులను కాపాడుకోవచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీక్) శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం మరియు జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'కృషి సఖీల' కోసం నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ శిబిరం బుధవారం రెండో రోజుకు చేరుకుంది.

పశువుల ఎరువులతోనే పుడమికి పునరుజ్జీవం మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ రైతులకు శిక్షణనిస్తూ, రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల సారాన్ని పెంచడంలో పశువుల ఎరువుల ప్రాముఖ్యతను వివరిస్తూ.. వర్మి కంపోస్ట్, వర్మీవాష్ తయారీ విధానాలను ప్రయోగాత్మకంగా చూపారు. అజోల్లాను అటు పశువులకు మేతగా, ఇటు పంటలకు ఎరువుగా ఎలా వాడాలో వివరించారు. అలాగే, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ పొందే విధానం మరియు మార్కెటింగ్ మెళకువలను కృషి సఖీలకు తెలియజేశారు. జీవ నియంత్రణతో పురుగుల వేట సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై రైతులకు దిశానిర్దేశం చేశారు. నివారణోపాయాలు: పత్తి, మిర్చి, కంది వంటి పంటల్లో రసం పీల్చే పురుగుల కోసం పసుపు, నీలం, తెలుపు జిగురు అట్టలను అమర్చుకోవాలి. వేప నూనె వాడకం: తొలిదశలో 1500 పిపిఎం వేప నూనె పిచికారీ చేయాలి. ఎరలు: రెక్కల పురుగుల కోసం ఎకరానికి 4 లింగకర్షక బుట్టలు, పురుగుల నివారణకు సోలార్ దీపపు ఎరలను వాడాలని సూచించారు. జీవ శిలీంద్ర నాశినులు: ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వాడటం ద్వారా తెగుళ్లను, బవేరియా బసియానా మరియు వర్టిసిలియం లకానీ ద్వారా పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీడీ శ్రీమతి జి. నివేదిత, వ్యవసాయ అధికారులు కె. మల్లారెడ్డి, బి. భువనేశ్వరి, కేవీకే శాస్త్రవేత్తలు మరియు 30 మంది కృషి సఖిలు, రైతులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులపై న్యాయస్థాన తీర్పు తప్పదు

### కాలయాపన చేస్తున్న స్పీకర్... అబద్ధాల పునాదిపై సాగుతున్న కాంగ్రెస్ పాలన

### - బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర విమర్శలు



కుత్బుల్లాపూర్, (విజన్ ఆంధ్ర): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత కేసు విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా బుధవారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అబద్ధాల పునాదిపై పాలన సాగిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఢిల్లీలో రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగాన్ని కాపాడతానని నీతులు చెబుతారని, కానీ అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గోతులు తవ్వుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అబద్ధాల ప్రచారం, ప్రజలను తప్పుదోవ పట్టించే హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటికీ చెప్పుకోదగిన అభివృద్ధి లేదన్నారు. బుల్డోజర్ల పాలనతో ప్రజల దృష్టిని మళ్లిస్తూ పాలన కొనసాగిస్తోందని విమర్శించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల వద్ద చెప్పుకునే ఒక్క పని కూడా లేదని, ఈసారి ఏ దేవుడి మీద ఒట్టు వేసి ప్రజలను నమ్మిస్తారో చూడాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశంలో స్పీకర్ కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో న్యాయస్థానం తప్పకుండా అనర్హత ప్రకటిస్తుందని, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని కేపీ వివేకానంద్ స్పష్టం చేశారు.

రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే బీఆర్ఎస్ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# 24 గంటల్లో ఛేదించిన దుండిగల్ వృద్ధ మహిళ హత్య కేసు

### సీసీ కెమెరాలే కీలకం... నిందితురాలి అరెస్టు ! పనివారిపై

### అప్రమత్తత తప్పనిసరి: ఏసీపీ శంకర్ రెడ్డి



దుండిగల్, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన వృద్ధ మహిళ హత్య కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితురాలిని అరెస్టు చేయడం ప్రశంసనీయంగా నిలిచింది. ఈ కేసు వివరాలను బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మెద్చల్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శంకర్ రెడ్డి వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చర్చ్ గాగిలాపూర్ గ్రామానికి చెందిన చిన్నబట్టిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ హత్యకు గురైంది. ఈ ఘటనకు సంబంధించి అదే గ్రామానికి చెందిన పి. కవిత (36) అనే మహిళను నిందితురాలిగా గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలు గత 15 రోజులుగా మృతురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తూ ఆమె నమ్మకాన్ని సంపాదించుకున్నట్లు విచారణలో తేలిందన్నారు.

ఫిబ్రవరి 2న మధ్యాహ్న సమయంలో వృద్ధ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న వేళ, ఆమెపై దాడి చేసి హత్య చేసిన నిందితురాలు, అనంతరం బంగారు చెవి కమ్మలు, ఉంగరాన్ని అపహరించినట్లు పోలీసులు తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను స్థానిక ఆభరణాల దుకాణంలో విక్రయించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయిందన్నారు.

**సీసీ కెమెరాలే కీలకం?**

ఈ కేసు ఛేదనలో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలక పాత్ర పోషించిందని ఏసీపీ శంకర్ రెడ్డి తెలిపారు. చర్చ్ గాగిలాపూర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా నిందితురాలి కదలికలను గుర్తించిన పోలీసులు, సీసీఎస్, ఎస్‌వోటీ బృందాల సహకారంతో దర్యాప్తును వేగవంతం చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు అని చెప్పారు. నిందితురాలిని బుధవారం రాత్రి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుంచి ఒక జత బంగారు చెవి కమ్మలు, ఉంగరం, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**గత ఘటనలే నేటి భద్రతకు బాటలు!**

వృద్ధ మహిళ హత్య జరిగిన ప్రాంతానికి సమీపంలో, మేరీమాత చర్చి వద్ద ఐదేళ్ల క్రితం కూడా ఒక హత్య జరిగిన విషయం గుర్తు చేస్తూ, అప్పట్లోనే భద్రతను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో స్థానిక నివాసి శ్రీకర్ రెడ్డికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఏసీపీ తెలిపారు. ఆయన స్పందించి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్లే నేటి ఘటనలో స్పష్టమైన దృశ్యాలు లభించి, కేసు వేగంగా ఛేదించగలిగామని చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీకర్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు.

**ప్రజలకు ఏసీపీ సూచనలు**

ఇళ్లలో పనికి పెట్టుకునే వారి పూర్తి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. వారి నేపథ్యాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలని ఏసీపీ శంకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. అలాగే పనివారితో వ్యక్తిగత విషయాలు, విలువైన సమాచారం షేర్ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. షాపులు, అపార్ట్‌మెంట్లు, పెద్ద భవనాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు."ఇది కేవలం పోలీసులకు సహకారం మాత్రమే కాదు... మన కుటుంబం, మన పరిసరాల భద్రతను మనమే కాపాడుకున్నట్లవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

**పోలీసులకు అభినందనలు... రివార్డుల హామీ**

ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా, వేగంగా ఛేదించి నిందితురాలిని అదుపులోకి తీసుకున్న దుండిగల్ పోలీసులను ఏసీపీ శంకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి తగిన రివార్డులు అందజేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తులో దుండిగల్ ఎస్‌హెచ్ఓ పి. సతీశ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డా. దళ్ నాయుడు, ఇన్‌స్పెక్టర్ సుందర్ రెడ్డి, ఎస్ఐలు టి. శంకర్, రాజేష్, శ్రీనివాసరావు, కే. రంజిత్ రెడ్డి, డీఎస్ ఈశ్వర్‌తో పాటు దుండిగల్ పోలీస్ సిబ్బంది సమిష్టిగా పనిచేశారని తెలిపారు.

# పురపోరులో గెలుపే లక్ష్యంగా పని చేయాలి... కాంగ్రెస్ నాయకులు..



బోధన్, ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ పుర పాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సాలూర మండల అధ్యక్షులు రవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బోధన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బోధన్, సాలూర మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శంకర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ శరత్, నాయకులు అల్లే రమేష్, అశోక్, ఎంఎన్ గౌడ్,అనిల్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# జిట్టా నగేష్ ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలి: తుమ్మల వీరారెడ్డి

చిట్యాల ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపల్ పరిధిలోని ( శివనేనిగూడెం)1 వ వార్డు లో కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థి జిట్ట నగేష్ ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు.శివనేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు.సర్పంచ్ గా,యం పి టి సి మెంబర్ గా పని చేసి,ప్రజల సమస్యల పై అవగాహన ఉన్న నగేష్ ను గెలిపించాలని కోరారు.శివనేనిగూడెం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్ ను ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి,గోంగ్ర మహేందర్ రెడ్డి, దేవనక పెద్దయ్య, మల్లెబోయిన మల్లేశం, రుద్రవరం మల్లేష్, గోకుల నరేందర్ రెడ్డి, గాదె గీత, మహిళా సంఘం మండల నాయకురాలుచొప్పరి సంధ్యారాణి కందుల అనిత, రమాదేవి,నాగిళ్ళ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా గంగాధర్...

బోధన్, ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) : బోధన్ మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా పోరెడ్డి గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బోధన్ మండల సర్పంచ్ లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అమ్దాపూర్ గ్రామ సర్పంచ్ గంగాధర్ ను సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా, ఉపాధ్యక్షురాలుగా మద్ది రచన సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గా నరేందర్ రెడ్డి, కోశాధికారిగా బాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఆరిఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సర్పంచ్ కు అధ్యక్షులు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.



# న్యాయవాద ప్రొటెక్షన్ బిల్లును వెంటనే తీసుకురావాలి

చేవెళ్ల,ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): ఆస్తి వివాదాల నేపథ్యంలో మహిళా న్యాయవాదులపై జరుగుతున్న దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే న్యాయవాద ప్రొటెక్షన్ బిల్లును తీసుకురావాలని రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మహిళా న్యాయవాది కుమారి స్వప్న హత్యకు గురైన నేపథ్యంలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఆస్తి వివాదమే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఉదయం పొలానికి వెళ్లిన సమయంలో ముసుగులు ధరించిన సుపారీ గ్యాంగ్ కారులో వచ్చి కత్తితో దాడి చేసి పరారైనట్లు గ్రామస్తులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి దారుణ ఘటనలు మళ్లీ జరగకుండా నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, మహిళా న్యాయవాదులకు పూర్తి భద్రత కల్పించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఈ ఘటనకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన




చేస్తున్న న్యాయవాదుల పట్ల దురుసుగా ప్రవర్తించిన మొయినాబాద్ ఎస్సైను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాజేందర్, పాండురంగారెడ్డి, రాజుబాబు, అమర్‌నాథ్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, సుదర్శన్, రియాజ్ పాషా, అసోసియేషన్ సభ్యులు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలతోనే మహిళా సాధికారత సాధ్యం..

చేవెళ్ల,ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): బాలికలు స్వావలంబన సాధించాలంటే చదువుతో పాటు ఉపాధికి దోహదపడే నైపుణ్యాలు అవసరం అని స్మితి సీతా రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా ఇంటరాక్టివ్ మీట్ నిర్వహించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (పి.ఎల్.వో) సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి స్మితి సీతా రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మే నెల నుంచి బాలికల కోసం కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ అవగాహన, మెహందీ, బ్యూటీషియన్ కోర్సు, ఆర్థిక సాక్షరత, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి ఉపాధి కేంద్రిత శిక్షణలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మాట్లాడుతూ... విద్యతో




పాటు ప్రాయోగిక నైపుణ్యాలే యువతికి బలమైన ఆధారమని అన్నారు. మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త ఏ. కవిత విద్యార్థినుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కళాశాల పనిచేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతాం,సర్పంచ్ దున్న శ్రీనివాస్

నడిగూడెం ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) : నడిగూడెం గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని చెలక బజార్ బిసి కాలనీలో తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలపడంతో వెంటనే స్పందించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు బుధవారం పబ్లిక్ ట్యాప్ ను ఏర్పాటు చేసి అక్కడున్న ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేశారు. మంచి నీటిని వృధాగా పోనివ్వకుండా హౌస్ నిండిన వెంటనే మూతలు పెట్టాలని ప్రజలను కోరారు. పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఇంటి ముందు ఉన్న మురికి కాలువలోకి,బహిరంగ ప్రదేశాలలో రోడ్ల పైన చెత్తాచెదారం, ప్లాస్టిక్ సంచులు, ఇతర వ్యర్థాలు, వెయ్యరాదని కోరారు.మన గ్రామం మన పరిశుభ్రత మన అభివృద్ధి మనందరి బాధ్యత అనే నినాదంతో గ్రామంలో పారిశుద్ధం, అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాలని



తెలిపారు.గ్రామ అభివృద్ధిలో దాతల సహకారం కావాలని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు,వార్డ్ సభ్యులు దున్న శ్రీకాంత్,కాసాని మాదవి గోపినాథ్,గ్రామస్తులు,కాసాని వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

లిజిన్నారం ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర న్యూస్)లి జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల్లో మాదారం గ్రామంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను నెరవేర్చకుండా చేస్తున్న ప్రచారాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగడానికి వస్తే వారు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని వారి నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే అధికారం లేదని, అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని, కష్టపడి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకీ సరైన బుద్ధి చెప్పే



విధంగా పనిచెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ,జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ,పటాన్చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణా కోర్సుల తరగతులను పరిశీలించిన డీజిఎం

### - ఎస్ అనిల్ కుమార్



నస్పూర్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్ వృత్తి శిక్షణ కోర్సుల తరగతులను డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ మాట్లాడుతూ... శ్రీరాంపూర్ ఏరియాలో సుమారు 555 మంది మహిళలు వివిధ రకాల వృత్తి శిక్షణ కోర్సులను నేర్చుకుంటున్నారని, ఈ శిక్షణ కోర్సుల ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన పొందవచ్చని మహిళలు తరగతులు విధిగా హాజరు కావాలని, ఫ్యాకల్టీ వారి వద్ద నుండి నైపుణ్యాన్ని పొంది స్వయం ఉపాధి వైపు ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని, ప్రతి ఒక్కరి కి మార్గదర్శకులు కావాలని వారికి సూచించారు. అలాగే హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, శిక్షకులతో మాట్లాడుతూ... మహిళల హాజరు, వారి యొక్క పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ సింగరేణి సేవా సమితి అధికారి ఎస్. సురేందర్ పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలి

### - బిజెపి నాయకులు చిలకముడి రవి కిరణ్

అనంతగిరి, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని బిజెపి నాయకులు చిలకముడి రవి కిరణ్ అన్నారు. అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో ఈనెల 8వ తేదీన జరగబోయే గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు మండల వ్యాప్తంగా చుట్టుపక్కల గ్రామాల వారు జాతరలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో విచ్చేస్తారని అన్నారు. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటున్న గంగమ్మ జాతరను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జరుపుకోవాలని మన కోరారు. గ్రామ యువత జాతర కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గంగమ్మ జాతర ప్రతి ఒక్కరికి సంబంధించినది కావున గ్రామస్తులు పార్టీలకతీతంగా కుల మతాల భేదాలు లేకుండా నిర్వహించుకోవాలని అన్నారు.

## ఈవీఎంలకు కట్టుదిట్టమైన భద్రత

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం నెలవారీ తనిఖీ లు చేసినట్లు వివరించారు. ఎన్నికల అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చిన్నమందడి గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పొగాకు, మద్యం మరియు ప్రాసెస్డ్ ఫుడ్ వలన క్యాన్సర్ బారిన పడుతారు అని, కావున ప్రతి వ్యక్తి క్యాన్సర్ కు కారణమయ్యే పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవటం మరియు వ్యాయామం చేయడంవలన అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చు అని సూచించారు అంతేకాకుండా, శరీరంలో సంభవించే ఆకస్మిక అనారోగ్య మార్పులను గుర్తించి, తగిన వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. డిస్టిక్ మెడికల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ కు సంబంధించిన అన్ని రకాల పరీక్షలను మన వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మరియు మాతా శిశు వైద్యశాలలో చేస్తారు అని తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లా గురించి మరియు రోడ్డు భద్రత చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, తహసిల్దార్ పాండు, డిస్టిక్ మెడికల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎంపీ. డీ.వో పరిణిత, సబ్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, పారా లీగల్ వాలంటీర్ అహ్మద్, గ్రామ సర్పంచ్ స్వరూప మరియు మాజీ సర్పంచ్ సూర్యచంద్ర పాల్గొన్నారు.




# ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

నిజామాబాద్, ఫిబ్రవరి 04 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ దిలీప్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ గురించి ఆరా తీశారు. గోప్యతను పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్రణ జరిపించాలని, పోలీసు భద్రత మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన మీదట వివరాలు ఎక్కడ కూడా బయటకు వెళ్లడి కాకుండా చూడాలని, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ముద్రణ అనంతరం సాఫ్ట్ కాపీలను పూర్తిస్థాయిలో హార్డ్ డిస్క్ నుండి కూడా తొలగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు చేపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పత్రాల ముద్రణ విషయంలో ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలను మరోమారు క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన వెంటనే గట్టి బందోబస్తు మధ్యన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి తెలంగాణ జాగృతి అధ్యయన కమిటీలతో కల్వకుంట్ల కవిత వరుస సమావేశాలు

బంజారాహిల్స్ -4-2-2026, హైదరాబాద్ తెలంగాణ సమగ్రాభివృద్ధి – సబ్బండ వర్గాల వికాసం సామాజిక తెలంగాణ సాధన కోసం 50 అధ్యయన కమిటీలను ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా బ్లూ ప్రింట్ రూపొందిస్తున్న అధ్యయన కమిటీలు

ఇప్పటికే నివేదిక సమర్పించిన పలు కమిటీలు.. త్వరలోనే నివేదికలు ఇవ్వనున్న మిగతా కమిటీలు.. ఒక్కో కమిటీలో ముగ్గురు నుంచి నలుగురు సభ్యులను నియమించిన జాగృతి అధ్యక్షురాలు

ఆయా రంగాల నిపుణులు, ప్రముఖులు, క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా నివేదికల రూపకల్పన

ఆయా కమిటీల నివేదికల ఆధారంగా రాష్ట్ర అభివృద్ధితో పాటు వివిధ వర్గాల ప్రజల సాధికారత కోసం రూట్ మ్యాప్ రూపొందే ప్రయత్నాల్లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



# ఆదమరిస్తే అంతే సంగతి

కెనాల్ వంతెనకు ఒకవైపు రక్షణ దిమ్మెలు పూర్తిగా శిథిలావస్థకు గురికావడంతో అటువైపుగా నిత్యం ప్రయాణించడం ప్రమాదకరంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ వంతెనకు ఒకవైపు రక్షణ దిమ్మెలు సరిగ్గా లేకపోవడంతో రాత్రి సమయాల్లో అటువైపు వెళ్ళే వెల్లుళ్ళ, జగ్గసాగర్, ఆత్మకూర్, మెట్ల చిట్టాపూర్ తదితర గ్రామాల ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనదారులు, వంతెనపై ప్రయాణించాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు వాపోతున్నారు. గతంలో అక్కడ ప్రమాదం జరిగి, ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ వంతెనకు రక్షణ దిమ్మెలు నిర్మించకపోవడంపై ప్రజల్లో, ప్రయాణికుల్లో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కావున ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఈ సమస్యపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షించి, అక్కడ వంతెనకు ఒకవైపు శిథిలమైన రక్షణ దిమ్మెలు వెంటనే నిర్మించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

# రమేష్ యాదవ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది!!

### రమేష్ యాదవ్ భౌతిక దేహానికి నివాళులర్పించి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు!

### ఆడబిడ్డల చదువులకు 75000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేసి మానవత్వం చాటుకున్న!!

### జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామ అభిమానులు!!



కొల్లాపూర్ ఫిబ్రవరి 4 : (విజన్ ఆంధ్ర) : సమాజంలో జీవిస్తున్న మనిషి యొక్క నడవడిక మాట తీరు వ్యక్తి మంచితనమే వాళ్ల మరణించిన అనంతరం ఆ గ్రామ ప్రజలు వాళ్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు అభిమానులు వాళ్ల మంచితనం గురించి బహిరంగంగా చర్చించుకుంటారు. అయితే నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బుగ్గన యాదవ్ కు ముగ్గురు కుమార్ లు ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం బుగ్గన యాదవ్ పక్షవాతం అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో, కుటుంబ భారాన్ని ముగ్గురు కుమారులు మోస్తూ వస్తున్నారు. అయితే పెద్ద కుమారుడైన రమేష్ యాదవ్ అతని భార్యను తీసుకొని గత రెండు నెలల క్రితం జీవన ఉపాధి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లాడు. రెండు రోజుల క్రితం బిపి కారణంగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి తుది శ్వాసను విడిచాడు. విషయం తెలుసుకున్న జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్నేహితులు, గ్రామస్తులు, రమేష్ యాదవ్ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జటప్రోలు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానవత్వంతో మృతుడి ఆడబిడ్డల చదువు కోసం 75000వేల రూపాయలను ఆర్థిక సహాయంగా రమేష్ కుటుంబ సభ్యుల సమక్షంలో గ్రామ పోస్ట్మాన్ కు ఆడబిడ్డల పేర్లు పై ఫిక్స్ చేయాలని కుటుంబ సభ్యులకు చెప్పారు. అలాగే మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రమేష్ యాదవ్ అభిమానులు మాట్లాడుతూ, బుగ్గన యాదవ్ కుటుంబం జటప్రోలు లో ఒక మంచితనానికి మారుపేరుగా జీవిస్తుందని అన్నారు. ఆ కుటుంబం పై ఉన్న మంచితనమే నేడు ఆ కుటుంబానికి ఇంతమంది అభిమానులు ఆదరణగా కలిసి రావడం జరిగిందని వాళ్ళు అన్నారు. అలాగే బుగ్గన్న యాదవ్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ శ్రేణులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జటప్రోలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి గుండం విజయలక్ష్మి గోపాల్, గ్రామ ప్రస్తుత ఉపసర్పంచ్ పబ్బ ప్రమోద్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎస్.కె కాజా, తాజా మాజీ వార్డు మెంబర్లు, జటప్రోలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా పై స్పెషల్ డ్రైవ్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 ,( విజన్ ఆంధ్ర) ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని జైనథ్ సిఐ జి శ్రావణ్ తెలిపారు. సాత్నాల మండలం సైద్ పూర్ గ్రామంలో బుధవారం 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. గుడుంబా పై స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ డ్రైవ్ లో 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు 12 మందిపై బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గుడుంబా, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఉండాలని ఎలాంటి గృహహింస చర్యలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియా పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. సి సి ఎస్ సి ఐ చంద్రశేఖర్, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కలిసికట్టుగా కాంగ్రెస్ ప్రచారం

## గెలుపే లక్ష్యమని నినాదం

### మున్సిపల్ ప్రచారంలో చేయి చేయి కలిపిన నేతలు

### మున్సిపల్ పీఠమే ధ్యేయంగా ముందుకు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపాలిటి అభివృద్ధి చెందాలంటే అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ , అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కోరారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు అల్లూరి సంజీవ్ రెడ్డి, గంద్రత్ సుజాత, సాజిద్ ఖాన్ ,బోరంచు శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి మున్సిపల్ పరిధిలోని 21,22 వార్డు లలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ఒసావర్ వెంకటి , మన్సూర్ ఖాన్ లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గెలుపే తమ లక్ష్యమని నినదించారు. అంతా కలిసికట్టుగా చేయి చేయి కలిపి ప్రచారం చేపట్టామన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ పీఠం హస్తగతం చేసుకోవడమే ధ్యేయంగా ముందుకు పోతున్నామన్నారు. వార్డులను చుట్టేస్తు ప్రచారంలో కదం తొక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. మున్సిపల్ పరిధిలోని కాలనీలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరుతున్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,మాజీ డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజరెడ్డి,మాజీ జెడ్పిటీసి గోక గణేష్ రెడ్డి,లోక ప్రవీణ్ రెడ్డి,బండి దేవిదాస్ చారి,దీపక్ రావు,సురేందర్, నాగర్కర్ శంకర్,శ్రీలేఖ ,సర్పంచ్ అచ్చుత్, ఉపసర్పంచ్ గౌతమ్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, వెంకట్, స్థానిక కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్ని సర్వే నెంబర్లు గోల్డెన్ రికార్డులుగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### 15 తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానం పక్కాగా అమలు కావాలి



కడప,ఫిబ్రవరి 4( విజన్ ఆంధ్ర) భూ రికార్డుల స్వచ్ఛీకరణ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ రికార్డులను గోల్డెన్ రికార్డులుగా తీర్చిదిద్దే చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణతో ఎలాంటి భూ సమస్యలు లేని గోల్డెన్ రికార్డుల సాధన కోసం సంబంధిత ఆర్డీవోలు, తహాశీల్దార్లతో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా,రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆయా ఆయా రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలతో సమీక్షిస్తూ. క్షేత్రస్థాయి సమస్యలు, అనుభవాలను తహాశీల్దార్లను అడిగి తెలుసుకుని. వారికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో గతంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల భూ ఆక్రమణలు, భూ రికార్డుల్లో తప్పిదాలు జరిగాయన్నారు. ప్రత్యేకించి బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలతో పాటు, బి.మఠం మండలంలో అధిక సంఖ్యలో భూ సమస్యలు ఉన్నట్లు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదులు అందడం జరిగిందనన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక టీముల ద్వారా అన్ని గ్రామాలలో రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో కూడిన ప్రత్యేక టీమ్ సభ్యుల ద్వారా అన్ని గ్రామాల్లో భూ రికార్డులను జల్లిపట్టడం జరిగిందన్నారు. ప్రతి సర్వే నెంబర్ ను, సంబంధిత విస్తీర్ణాన్ని ఆర్ఎస్ఆర్, వెబ్ ల్యాండ్ ద్వారా నమోదు చేసి ఆరెంజ్, గ్రీన్, ఎల్లో రికార్డులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక చర్యల్లో భాగంగా రెండు నెలల పాటు సూపర్ చెక్ చేసి అన్ని గ్రామాలల్లో గోల్డెన్ రికార్డులుగా తీర్చి దిద్దడం జరుగుతోందన్నారు. చాలా సమస్యలు ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చాయన్నారు. ఈ ప్రక్రియను ప్రత్యేక రెవెన్యూ టీముల ద్వారా సమర్థవంతంగా అన్ని గ్రామాల్లో గోల్డెన్ రికార్డులుగా మార్చడంలో కృషి చేసిన రీసర్వే జిల్లా ప్రత్యేక అధికారి శిరీష ను జిల్లా కలెక్టర్ అభినందించారు. అత్యంత ప్రధాన్యతతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎటువంటి తప్పిదాలు,ఎలాంటి వ్యక్తిగత, రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా వెరిఫికేషన్ చేయాలని ప్రత్యేక టీమ్ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

15 తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానం పక్కాగా అమలు కావాలి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల 15వ తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా. అన్ని శాఖల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇక మీదట అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలన్నారు.

స్కాన్డ్ డాక్యుమెంట్ అప్ లోడ్ తప్పనిసరి

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతి శాఖ వారి పరిధిలోని డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అన్ని కార్యకలాపాలకు సంబంధించిన డేటాను స్కాన్డ్ డాక్యుమెంట్ రూపంలో భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, అన్ని తహాశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల నెంబర్లు తప్పుగా ఉంటే చర్యలు తప్పవు

## -ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04,( విజన్ ఆంధ్ర) వాహనాల నెంబరు ప్లేట్లపై అంకెలను, అక్షరాలను మార్చినా, తగ్గించినా, దిద్దినా, తప్పుడు నెంబర్లు వేయించుకున్నా సదరు వాహనాలను స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఇలా చేయటం చట్టరీత్యా నేరమన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆటో నెంబరు ప్లేటుపై ఉన్న ఒక అక్షరాన్ని చెరిపేసి ఆటోను నడుపుతున్న ఇద్దరిపై మంగళవారం టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మామా అల్లుళ్లు అయిన సుందరయ్యనగర్కు చెందిన మొహ్మద్ హఫీజ్, అజహర్ బేగ్ లు ఏపీ 01 టీఏ 1561 నెంబరు గల ఆటోను కొనుగోలు చేసి నెంబరు ప్లేటుపై ఉన్న 'ఏ' అనే అక్షరాన్ని తొలగించి ఆటోను నడుపుతుండగా తనిఖీల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒక అక్షరం తొలగించిన మామా అల్లుళ్లపై కేసులు నమోదు చేశామన్నారు. వాహనంపై నెంబరు ప్లేటు లేకుండా నడిపినా, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినా కేసులు నమోదవుతాయన్నారు. నెంబరు ప్లేటుపై ఇతర పేర్లు, డ్రాయింగ్లు సైతం ఉండకుండా నిర్దేశిత నెంబరు ప్లేటు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కే నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో త్వరలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 04 , (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత, మహిళలకు ఆధునిక విద్యా ఫలాలను అందించడమే లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో త్వరలో గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో 'భారత్ దేఖో' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ శాఖకు ల్యాప్‌టాప్‌లు, విజ్ఞానదాయకమైన పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా విద్యా అవకాశాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. ముఖ్యంగా డిజిటల్ లైబ్రరీల ద్వారా యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని, ఇది నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ యొక్క సామాజిక-ఆర్థిక వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. 'భారత్ దేఖో' సంస్థ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, సతీష్, నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి రాహుల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రొమిలా, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలకు జోష్ నింపిన పొంగులేటి

కల్లూరు,పిబ్రవరి04(విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీలో యన్ యస్ పి క్రాస్ రోడ్డు నుండి కల్లూరు అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తో కలిసి రోడ్డు షో లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు.

మున్సిపాలిటీలో 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.కల్లూరు మున్సిపాలిటీ గెలిచిన వెంటనే రాష్ట్రము లోనే నెంబర్ 1 మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తాం అని అయన తెలిపారు. ఉబ్బన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో రాచపోలు రాజశేఖర్,వేముల చార్లెస్,వేమ్ నాని బి ఆర్ యస్ పార్టీ కి చెందిన 100 కుంటుంబాలను కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది.

వారిని కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన పొంగులేటి, మట్టా, మువ్వా. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు కల్లూరు మున్సిపాలిటీ గా మొట్టమొదటిసారి ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో నడిపిస్తానని హామీ ఇచ్చిన మంత్రి

పొంగులేటి . పట్టణంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన పొంగులేటి,మట్టా..

నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాము అని ప్రజలందరూ మీ ఆశీస్సులు అందించాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,20 మంది మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ లోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం నిర్వహించిన డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

ఆసిఫాబాద్ ,ఫిబ్రవరి 04, (విజన్ ఆంధ్ర) ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ స్నేహ--శ్యామ్‌కు మద్దతుగా డీసీసీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని, ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పరిచయం చేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో 13,14 వ వార్డు ఇన్‌చార్జులు కిషన్ గౌడ్, రాము, కమల్ నాథ్ రెడ్డి, సోమశేఖర్, మహమ్మద్, మానే సంతోష్,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీంపూర్ లో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### మహిళలతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని ధనోర, అందరబంద్, గుంజాల, కరంజి టి, బెల్సరీ రాంపూర్, భీంపూర్, మార్కగూడ, వడగావ్, వడూర్, నిపాని, అంతర్ గావ్ గ్రామాల్లో నూతన వివో భవన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి రూ. 1.30 లక్షలతో భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలను మహిళలతోనే ప్రారంభిస్తామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల

# మండలంలో పడకేసిన పెన్షన్ల పంపిణీ

### -ఫిబ్రవరి వచ్చినా చేరని జనవరి 'పైసలు'

### -మాత్రల కోసం అప్పులు.. తిండి కోసం తిప్పలు

### -సాంకేతిక సాకులతో కాలయాపన చేస్తున్న అధికారులు

నల్లబెల్లి, ఫిబ్రవరి 4(విజన్ ఆంధ్ర): చేతిలో పని లేదు.. ఒంట్లో ఓపిక లేదు.. ఉన్న ఒక్క 'ఆసరా' కాస్తా ఇప్పుడు అందని ద్రాక్షలా మారింది. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు నల్లబెల్లి మండలంలో లబ్ధిదారులను కన్నీరు పెట్టిస్తున్నాయి. నెల ప్రారంభమై నాలుగు రోజులు గడుస్తున్నా, జనవరి నెలకు సంబంధించిన డబ్బులు ఇంకా చేతికి అందకపోవడంతో వేల సంఖ్యలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ఆకలి కేకలు.. అనారోగ్య తిప్పలు

నల్లబెల్లి మండల వ్యాప్తంగా సుమారు 5592 మంది లబ్ధిదారులు పెన్షన్లపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో వృద్ధులు 2075,వితంతువులు 2173, దివ్యాంగులు 730, గీత కార్మికులు 178,నేత కార్మికులు 83,ఒంటరి మహిళా 141,బీడీ కార్మికులు 212 మంది ఉన్నారు. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీనే ఖాతాల్లో పడాల్సిన నగదు, గత కొంతకాలంగా నెలాఖరు వరకు రాకపోవడం గమనార్హం. డిసెంబర్ నెల పెన్షన్ జనవరి చివరలో రాగా, ఇప్పుడు జనవరి పెన్షన్ కోసం ఫిబ్రవరిలో పడిగాపులు కాయాల్సి వస్తోంది. మందులు కొనుక్కోవడానికి పైసల్లేక, తిండికి గతి లేక చాలా మంది అప్పులు చేసి కాలం వెళ్లదీస్తున్నారు.



సాంకేతికమా? నిధుల లేమా?

పెన్షన్ల జాప్యంపై అధికారుల వివరణ ఎప్పుడూ ఒకేలా ఉంటోంది. "సర్వర్ బిజీ", "సాంకేతిక సమస్యలు" వంటి సాకులు క్షేత్రస్థాయిలో బాధితుల కడుపు నింపడం లేదు. డిజిటల్ చెల్లింపుల యుగంలోనూ ఒక బటన్ నొక్కితే లబ్ధిదారుల ఖాతాల్లో పడాల్సిన నగదు, రోజుల తరబడి ఎందుకు నిలిచిపోతుందనేది యక్షప్రశ్నగా మారింది. బ్యాంకుల చుట్టూ, పోస్ట్ ఆఫీసుల చుట్టూ తిరగలేక వృద్ధులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.

లి"ఆలస్యం చేస్తే ప్రాణాలు ఎట్లా నిలవాలిలి

"పెన్షన్ వస్తేనే మాత్రలు కొనుక్కుంటా. నెల నెలా ఇట్లనే ఆలస్యం చేస్తే మా ప్రాణాలు ఎట్ల నిలవాలి? ఉన్న ఒక్క ఆధారం కూడా అందని ద్రాక్షలా మారింది. ఇప్పుడు పైసల్లేక అప్పు తెచ్చుకుని బతుకుతున్నా. ప్రభుత్వం మమ్మల్ని కనికరించాలి."

---దురిశెట్టి వీరలక్ష్మి , వృద్ధురాలు

లిఆందోళన చెందవద్దులి

"సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. నిధులు ఇప్పటికే మంజూరయ్యాయి. ఒకటి రెండు రోజుల్లో లబ్ధిదారులందరి ఖాతాల్లో జమ అవుతాయి. ఎవరూ ఆందోళన చెందవద్దు"

ఎంపీడీవో, శ్రీనివాస్ నల్లబెల్లి.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

## ఆదిలాబాద్‌లో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం

## ఈనెల 6--8 తేదీల్లో అవకాశం

## ------ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజార్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 , (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, ఉద్యోగుల సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజార్షి షా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. పోలింగ్ రోజున డ్యూటీ కారణంగా ఓటు వేయలేని సిబ్బంది ముందస్తుగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయదలిచిన ఉద్యోగులు తమ వెంట ఎన్నికల డ్యూటీ ఆర్డర్, ఓటరు గుర్తింపు కార్డు , ఫారం-12 తీసుకురావాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సందేహాల నివృత్తి కోసం నోడల్ అధికారి ఎ. ఫణీందర్ రావు ఫోన్: 8106517561 ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

# ఆదిలాబాద్ పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

## నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

## పాల్గొన్న 70 మంది సాయుధ సిబ్బంది.

## సాయుధ సిబ్బంది, పోలీసు అధికారులతో పట్టణంలో ఫ్లాగ్ మార్చ్.

## - ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 ,( విజన్ ఆంధ్ర ) రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన కూడల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ప్రజలకు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచిస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా తెలియజేయాలని తెలిపారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులు లాంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, ఎస్ఐలు నాగనాథ్, అశోక్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, వ్యయ నియంత్రణపై అవగాహన సదస్సు




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04,( విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి, వ్యయ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్), ఎన్నికల వ్యయంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, ఎన్నికలలో వ్యయ పరిమితి ఒక లక్ష రూపాయలుగా నిర్ణయించబడిందని, అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను నిర్ణీత ఫారమ్ 1, 2, 3, 4లలో పొందుపరచాలని సూచించారు. అభ్యర్థులు తాము చేసిన ఖర్చుల వివరాలను ఈ నెల 6వ, 9వ తేదీలలో మున్సిపల్ కార్యాలయంలో ఆడిటర్లకు చూపించి, తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దేవి, రాజేశ్వర్, వ్యయ పరిశీలకులు విజయ, నోడల్ అధికారులు మనోహర్, సునీత, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, ఇతర ఎన్నికల అధికారులు, అభ్యర్థులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన:

## సీఆర్పీ సేవల నిలిపివేత.....

## -----జిల్లా విద్యాధికారి ఎస్. రాజేశ్వర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04 , (విజన్ ఆంధ్ర) ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఆదిలాబాద్ భీంపూర్ మండలం పిప్పల్‌కోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గా పనిచేస్తున్న పి. రవీందర్‌ను విధుల నుండి తొలగిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ రాజేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు.

మండల విద్యాశాఖాధికారి సమర్పించిన నివేదిక ప్రకారం, సదరు ఉద్యోగి ఒక రాజకీయ పార్టీలో చేరడమే కాకుండా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నట్లు నిర్ధారణ అయిందని, ఈ విషయంపై దినపత్రికల్లో వచ్చిన వార్తలు, విచారణలో బయటపడ్డ ఆధారాలను పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్షణ తెలంగాణ ఉపాధి ఒప్పంద నిబంధనల ప్రకారం సిబ్బంది రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు. క్రమశిక్షణా ఉల్లంఘనకు సంబంధించి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే సదరు ఉద్యోగిని తక్షణమే విధుల నుండి తొలగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

## -పదో తరగతి టాపర్లకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు పారితోషకం

నల్లబెల్లి, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆర్థిక నష్టపోకుండా ఉండాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ అన్నారు . బుధవారం నల్లబెల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చదువుకో తెలంగాణ అనే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చదువులో ముందుండాలని సూచించారు . ఈ సందర్భంగా డిఎం వర ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతిభవంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేపట్టినట్లు చెప్పారు . రాష్ట్రస్థాయిలో టాపర్ గా వచ్చిన విద్యార్థికి 5 లక్షలు , రెండో స్థానం విద్యార్థికి 3 లక్షల రూపాయల తో పాటు ప్రతి జిల్లా స్థాయి మొదటి స్థానం విద్యార్థులకు 2 రెండు లక్షల చొప్పున,119 నియోజకవర్గస్థాయి విద్యార్థులకు లక్ష రూపాయలు , రాష్ట్రంలోని 6 29 మండల స్థాయిలో ప్రథమ టాపర్లకు పదివేల చొప్పున నగదును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందిస్తున్నా అన్నారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత , కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి ఏ . సునీత నందిగామ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు , నల్లబెల్లి డివో పి . శ్రీను , బీడీఈ చరణ్ రాజ్, విజయ్ రెడ్డి లు పాల్గొన్నారు

# డిగ్రీ కాలేజ్ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహణ...

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04, (విజన్ ఆంధ్ర) ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ను పురస్కరించుకొని ట్రైబల్ డిగ్రీ కాలేజీ ఆదిలాబాద్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి నట్లు కళా శాల ఇంచార్జీ ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ లక్ష్మణ్ పుట్ట తెలిపారు

క్యాన్సర్ అవగాహన ర్యాలీ, విద్యార్థుల ఆనంద స్థాయిల పరిశీలన, ప్రేరణాత్మక ప్రసంగం

ఈ సందర్భంగా మోటివేషన్ స్పీకర్ ఘన రాజ్ జి.ఆర్. సానుకూల ఆలోచన, మానసిక బలం తో విద్యార్థులు క్యాన్సర్ అవగాహన దూతలు గా మారాలని పిలుపునిచ్చారు




# విఠల్ రుక్మిణి 3 వ వార్షికోత్సవం

కాగజ్ నగర్ ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లో తాటిపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ శివ సిద్ది హనుమాన్ మందిర్ తాటిపల్లి (కుర్తా)ఆలయం విఠల్ రుక్మిణి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన జరిగి 3 వ సంవత్సరాలు అవుతున్న సందర్భంగా 3 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున అభిషేకం,మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్నదానం మహా ప్రసాదం స్వీకరించారు.వరద నది మధ్యభాగం ప్రాంతంలో గల అతిపురాతనమైన శ్రీ శివ సిద్ది హనుమాన్ మందిర్ ప్రాంగణం లో 2023 వ సం ఫిబ్రవరి నెలలో 5 గురు సాదుసంతుల చేతల మీద గా భక్తుల కోరిక తీర్చుటకు 2వ పండరిపురం గా శ్రీ విఠల్ రుక్మిణి దేవి దర్శనం ఇస్తుంటారని అన్నారు ఆలయ కమిటీ ఛైర్మన్ దత్తు అన్నారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బదగే సంతోష్,భక్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్


నిజామాబాద్, ఫిబ్రవరి 04 :( విజన్ ఆంధ్ర) భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లను, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లను సైతం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అంతకుముందు భీంగల్ లో ఎస్.ఎస్.టీ బృందాలు నిర్వహిస్తున్న తనిఖీల ప్రక్రియను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట మున్సిపల్ కమిషనర్ గంగాధర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## చీటింగ్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు.... ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 04, (విజన్ ఆంధ్ర) ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని విద్యానగర్ కు చెందిన కొమ్మవార్ ప్రవీణ్ కుమార్ 2012 సంవత్సరంలో విడుదలైన గ్రూప్ 1 నోటిఫికేషన్ లో మార్శెట్టి రాజమణి ,భర్త (లేట్ )తిరుపతి ల కొడుకు అయినా మార్శెట్టి సాయి ప్రసాద్ కి గ్రూప్ 1 లో డి.ఎస్.పి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. నమ్మిన సదరు అభ్యర్థి 22 లక్షలు చెల్లించుకున్నారు. తీరా మోసపోయినట్లు గ్రహించి అతని పై ఫిర్యాదు చేయగా 1 టౌన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు. అలాగే ఇంకా ఎవరైనా అతనికి జాబ్ కోసం డబ్బులు ఇచ్చిన వాళ్లు ఉంటే నిర్భయంగా వచ్చి పిర్యాదు చేయవచ్చని సూచించారు.

# పాఠశాలను పట్టించుకోని అధికారులు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) శిథిలావస్థలో కోటగడ్డ మండల ప్రాథమిక పాఠశాల -- విద్యార్థుల భద్రతపై ఆందోళన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామం కోటగడ్డ మండల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. ఈ పాఠశాలలో చదువుతున్న చిన్నారులు, ఉపాధ్యాయులు భయభ్రాంతుల మధ్యనే చదువులు కొనసాగిస్తున్నారు.







పాఠశాల భవనం పైకప్పు ఎప్పుడు కూలిపోతుందో అన్న ఆందోళనతో ఉపాధ్యాయులు విద్యార్థులను తరగతి గదుల్లో కూర్చోబెట్టలేని పరిస్థితి నెలకొంది. భవనం భద్రతపై నమ్మకం లేకపోవడంతో పాఠశాల వరండాల్లోనే పిల్లలను కూర్చోబెట్టి బోధన కొనసాగిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి, శిథిలావస్థకు చేరుకున్న ఈ పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు పాఠశాల భవనాన్ని కూల్చివేసి అదే చోట నూతన భవనాన్ని నిర్మించడానికి అనుమతులు ఇచ్చినా కూడా ఇప్పటివరకు పాఠశాల భవనాన్ని అలానే ఉంచి విద్యార్థులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు గత ఆరు నెల క్రితమే పాఠశాల కూల్చివేతకు అనుమతి వచ్చినా కూడా ఇప్పటివరకు ఎలాంటి పనులు కూడా చేపట్టడం లేదు

## రాజకీయ పాచికల్లో బైలైంది ఎవరు..?

### మున్సిపల్ బీ-ఫారం వ్యవహారంలో ఎమ్మెల్యే చాణిక్య వ్యూహం



గద్వాల ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) గద్వాల మున్సిపాలిటీ లో రాజకీయాలు ఊహించని విధంగా ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. మున్సిపల్ బీ--ఫారం వ్యవహారం మొత్తం రాజకీయ సమీకరణాలను తలకిందులు చేసే స్థాయిలో కీలకంగా మారింది. ఈ రాజకీయ పాచికల ఆటలో చివరకు బైలైనవారు ఎవరు అన్న ప్రశ్న ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది.

మున్సిపల్ బీ--ఫారం విషయంలో చక్రం తిప్పింది ఎమ్మెల్యేనే అన్న వాదన బలంగా వినిపిస్తోంది. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సరితా తిరుపతయ్యకు సంబంధించిన బీ--ఫారాలు చెల్లుబాటు కాకుండా చేయడంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని రాజకీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో రాజకీయాలలో అందెవేసిన చెయ్యి, పూర్తిగా బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యర్థులు పరిస్థితిని అర్థం చేసుకునేలోపే, ఎమ్మెల్యే చాణిక్య నీతిని ప్రదర్శిస్తూ తన వ్యూహాన్ని అమలు చేశారని అంటున్నారు.ఎక్కడ తగ్గాలో కాదు, ఎక్కడ గెలవాలో తెలిసిన నాయకుడిగా ఎమ్మెల్యే మరోసారి తన రాజకీయ అనుభవాన్ని నిరూపించుకున్నారని స్థానిక నాయకులు,పట్టణ ప్రజలు వ్యాఖ్యానించుకోంటున్నారు.


# కాంగ్రెస్ పార్టీ లైన్‌కే నా కట్టుబాటు.. పార్టీ వీడే ప్రసక్తే లేదు

### ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో ఆయనకే తెలియదు

### మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య

గద్వాల ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ బుధవారం స్థానిక నాయకత్వంపై నిప్పులు చెరిగారు. జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిస్థితిని ఆమె రాజకీయ వ్యభిచారం గా అభివర్ణించారు. రాహుల్ గాంధీని, సంపత్ కుమార్‌ను అవమానించిన శక్తులపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని అన్నారు.రాష్ట్రమంతా ఒక తీరుగా ఉంటే, గద్వాలలో మాత్రం విచిత్రమైన పరిస్థితులు ఉన్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర నేతలు మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లను సైతం ఈ ప్రాంత నేతలు అవమానించారని ఆమె ఆరోపించారు. బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుయుక్తులు పన్నుతున్న శక్తులపై త్వరలోనే రాష్ట్ర అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

స్థానిక ఎమ్మెల్యే తీరుపై సరిత ఘాటు విమర్శలు చేశారు. ఒక్కోసారి ఒక్కో మాట మార్చే ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు కాపాడారో రాష్ట్ర నాయకత్వానికి తెలుసని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని ఆమె పేర్కొన్నారు.నేను పార్టీ వీడే ప్రసక్తే లేదని అన్నారు.తాను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి పని చేస్తున్నానని, పార్టీపై తనకు పూర్తి నమ్మకం ఉందని సరిత స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు. నాపై నమ్మకం ఉంచిన అభ్యర్థులను ఖచ్చితంగా గెలిపించుకుంటాను అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కుట్రలు చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# అయిజ పట్టణ అభివృద్ధియే మా ప్రధాన లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతునివ్వండి

### ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

అలంపూర్ ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వివిధ వార్డుల్లో తిరుగుతూ అక్కడి ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ బుధవారం ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు .

ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ

గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని అన్నారు.ఇందిరమ్మ యిండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. అయిజ పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇప్పటికే 600 ఇండ్లను ఇచ్చాం అని, ఇపుడు పోటీలో ఉన్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా 600 ఇండ్లు పట్టణానికి మంజూరు చేస్తామని సంపత్ కుమార్ తెలిపారు.పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అయిజ పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం కోసం కొద్ది రోజుల క్రితమే 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు



టెండర్లు పిలవడం జరిగిందని సంపత్ కుమార్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ విద్యావంతులను యువకులను రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది, కనుక వారిని గెలిపించి మీ మీ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా సంపత్ కుమార్ ఓటర్లను కోరడం జరిగింది.

పట్టణంలో హైమాస్టర్ లైట్లు ఏర్పాటు చేసి అయిజను కాంతుల మధ్య నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని, అయిజ నీ అభివృద్ధి చేయడం తప్ప మాకు ఇంకో పని లేదు అని అన్నారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో మీ యొక్క విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సంపత్ కుమార్ కోరడం జరిగింది. మార్చి 30 తర్వాత నుంచి అర్హులందరికీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ సంపత్ కుమార్ తీసుకుంటారు అని తెలిపారు.

లైట్ కావాలన్నా రోడ్డు కావాలన్నా మోరిగట్టాలన్న బస్సు కావాలన్నా రేషన్ కార్డు కావాలన్నా సన్న బియ్యం కావాలన్నా రుణాలు కావాలన్నా అది కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మాత్రమే సాధ్యమవుతుందని, కనుక ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి విలువైన ఓట్లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంపత్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ లో పోటీ చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం రాముడు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, మేడికొండ లక్ష్మీ కాంతారావు, ప్రజల, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం...

## మాన్యువల్ పద్ధతి లో సకాలంలో యూరియా అందించాలని సి పి ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో...

చిలుకూరు ఫిబ్రవరి04 (విజన్ ఆంధ్ర) : సకాలంలో రైతులకు యూరియాను అ౦దంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఐ నాయకులు ఆరోపించారు,బుధవారం చిలుకూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ దగ్గర కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులు యూరియాను తీసుకోవడం కోసం ప్రభుత్వాలు కొత్తగా ఒక యాప్ ను తీసుకువచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ యాప్ ద్వారా ఆన్లైన్లో యూరియాను రైతులు బుక్ చేసుకోవడం చాలా సమస్యగా మారిందని అన్నారు,ప్రతి రైతుకి ఆండ్రాయిడ్ మొబైల్ ఉంటేనే ఇది ఆన్లైన్లో బుక్ చేసుకోవడం సాధ్యం అవుతుందని ఈ



ఆండ్రాయిడ్ మొబైల్ గురించి అవగాహన లేనటువంటి రైతులు మరియు ఖరీదైనటువంటి మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయలేనటువంటి రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,అదీగాక ఆయా మండలాలకు సంబంధించిన రైతులకు వారి మండలానికి సంబంధించిన సొసైటీల ద్వారానే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు, రైతుల యొక్క సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు, యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోదాడ టు జడ్చర్ల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తుండగా చిలుకూరు మండల వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి సిపిఐ నాయకులతో మాట్లాడి రైతులకు సంబంధించిన యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీఇవ్వడంతో రాస్తారోకో విరమించారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేకు సాహెబ్ అలీ, చిలువేరు ఆంజనేయులు,మండవ అచ్చయ్య,కస్తూరి సైదులు, పిల్లుట్ల కనకయ్య,దంతగాని వీరస్వామి, మాదారపు వెంకటేశ్వర్లు, దొడ్డ నాగేశ్వర్ రావు, పిల్లుట్ల కృష్ణయ్య, మాదాసు చిన్న ముత్యాలు, టైలర్ సైదులు, బాలేబోయిన రవి, సిద్ధల రాములు, కొండ శేషయ్య,కందుకూరి పెద్ద వెంకటేశ్వర్లు,బొడ్డు కాశయ్య, కాసాని అంజయ్య,హోటల్ జానీ, మాదాసు ప్రశాంతు, గోసు శంబయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు అనంతరం బుదవారం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానాత్మక పథకాల గురించి కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. అనంతరం కళ్యాణి లక్ష్మి, షాది ముబ్బరక్, రైతలకు రైతుబంధు, రైతు బీమామిషన్ భగీరథ -- త్రాగునీరు సౌకర్యంయువతి విద్యార్థులకు కేసీఆర్ కిట్టు, గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ కిట్లొలిక సదుపాయాలు, మత్స్యకారులకు వాహనాలు,గొర్రెల పంపిణీ మొదలైన ఎన్నో పథకాలుకౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ప్రజలకు వివరాలను తెలిపి, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజ్జశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిఆర్ఎస్. పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి వడ్డేపల్లి మున్సిపాలిటీలో గులాబి పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళేశ్వరం క్షేత్రానికి వచ్చే భక్తులకు అవమానమేనా..?

### భక్తుల పై దురుసుగా ప్రవర్తించిన కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేసిన భక్తులు..!

మహాదేవపూర్ ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : నిత్యం శివ నామ స్మరణతో భక్తులు వేల సంఖ్యలో కాళేశ్వరం క్షేత్రంలోని పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకొని ముక్తి పొందాలని వచ్చే భక్తులకు అవమానాలు తప్పడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. దక్షిణ కాశీగ ప్రసిద్ధిగాంచిన ఈ క్షేత్రం అభివృద్ధి ఒకవైపు, భక్తులకు అవమానాలు మరోవైపు, అని భక్తులకు ఆవేదన వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర పుణ్యక్షేత్రని దర్శించుకోవడానికి నలుమూలల నుండి నిత్యం భక్తులు అధిక సంఖ్యలో వస్తూంటారు, కానీ ఈ క్షేత్రానికి వచ్చే భక్తులకు వసతుల కన్నా అవమానాలు ఎక్కువగా ఉన్నాయని. కాళేశ్వరానికి వచ్చిన భక్తుల పై కొందరు అసభ్యకరమైన మాటలతో దురుసుగా ప్రవర్తించుతున్నారని కొందరు భక్తులు వాపోయారు. వారిపై ఏ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు, శ్రీ కాళేశ్వర క్షేత్రానికి బుధవారం రోజున హైదరాబాద్ నుండి సందీప్ అనే వ్యక్తి తన తండ్రి అస్థికలను గోదావరి త్రివేణి సంఘంలో నిమజ్జనం చేసేందుకు తన కుటుంబ సమేతంగా వచ్చారు, వీఐపీ ఘాట్ వద్ద వాహనాలు నిలుపుకొనుటకు సరైన అవగాహన బోర్డ్ లు లేనివల్ల కారును ఘాట్ లోని ఒక్క పక్కకు నిలుపుకోవడంతో



చేయడంతో భక్తుని పై విఐపి ఘాటులోని సరస్వతీ మాత ఆలయ కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్, అసభ్యకరమైన మాటలతో వారిని దూషించారని ఇక్కడి నుండి వెళ్ళండి లేకపోతే నేను ఏం చేస్తాను నాకే తెలియదు అంటూ బెదిరించి భయాందోళనకు గురిచేస్తూ అసభ్యకరమైన మాటలతో భక్తుల మనోభావాలు దెబ్బతీసెల ప్రవర్తించాడని అన్నారు. కాంట్రాక్టర్ పై దేవస్థానకార్యాలయంలో భక్తులు ఫిర్యాదు చేశారు అదేకాక రానున్న మహాశివరాత్రి, సరస్వతి అంత్య పుష్కరాలు, 12 ఏళ్లకు ఒకసారి వచ్చే శ్రీ గోదావరి నది పుష్కరాలకు లక్షల్లో భక్తులు వస్తారని, ఇప్పటికైనా దేవస్థాన అధికారులు సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి వచ్చే భక్తులకు వసతులతో పాటు భక్తులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకున్నారు.

# అలియాబాద్‌లో కాంగ్రెస్ గర్జన...

### -మంత్రి కోమటిరెడ్డి రోడ్‌షోకు ప్రజల వెల్లువ
### -మున్సిపల్ ఎన్నికలు కాదు
### - ప్రజా అనుకూల శక్తులకు, ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య పోరాటం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర): మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి మంత్రి కి ఘన స్వాగతం పలికారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన భారీ రోడ్‌షో కాంగ్రెస్ పార్టీ జెండాలతో వీధులు కిటకిటలాడగా, ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతు కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి తీవ్రంగా వెనుకబడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అంటే మాటల పార్టీ కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే పార్టీ అని అన్నారు. గత పాలనలో మున్సిపాలిటీల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాలు సమానంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపడుతోందని తెలిపారు. అలియాబాద్‌తో పాటు మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని, దీనిని కార్యకర్తలు ప్రతి గడపకు చేరవేయాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదని అన్నారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీకి -- ప్రజా వ్యతిరేక శక్తులకు మధ్య జరుగుతున్న కీలక పోరాటమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూడు మున్సిపాలిటీల చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని నిజమైన అభివృద్ధి పాలనకు నాంది పలకాలని కార్యకర్తలకు గట్టి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): కొత్తగా ఏర్పడింది మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 5 వార్డులలో బుధవారం అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎస్సీ కాలనీ, బొడ్రాయి, రైల్వే స్టేషన్ మీదుగా వివేకానంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపాలిటీ పటిష్టత, వార్డుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిధులకు తోడు నా నిధుల నుండి అధిక మొత్తాన్ని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గానికి వెచ్చిస్తున్నానన్నారు. వర్షాకాలంలో వరద నీరు గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకుంటా అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, వెంకన్న, నెలమంచ అజయ్ రెడ్డి, బూర్ల లతా శంకర్, హరినాథ్, కొంతం శ్రీనివాస్2,3,4,5 వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగరడం ఖాయం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**



గజ్వేల్, 04 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ ప్రచారం జోరుగా సాగింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మరియు బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై ఈసారి బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 4వ వార్డు అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మంచి మనసున్న వ్యక్తి అని, నిత్యం ప్రజలకు సహాయం చేసే గుణం ఉన్నందునే ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేశామన్నారు. తాను చైర్మన్ గా ఉన్న సమయంలో కేంద్ర నిధులతో మున్సిపాలిటీని ఎంతగానో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. వార్డు ప్రజలు ఈ విషయాలను గమనించి, మున్సిపాలిటీలోని 20 వార్డులలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, 4వ వార్డులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో గ్రంథాలయాన్ని పునరుద్ధరిస్తామని, సిసి రోడ్లను మెరుగుపరుస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి వార్డు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కావున ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో బహుమతులు

జనగామ ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో బాగా చదవండి నగదు బహుమతులు పొందండి అనే పత్రిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి, చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన వారికి ఐదు లక్షలు ద్వితీయ బహుమతికి మూడు లక్షలు ప్రతి జిల్లా స్టాపర్ కు రెండు లక్షలు ప్రతి నియోజకవర్గ స్టాపర్ కు ఒక లక్ష రూపాయలు ప్రతి మండల ప్రథమ ర్యాంకర్ కు పదివేల నగదు బహుమతిగా శ్రీరామ్ సంస్థ అందజేయడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీరామ్ సంస్థ వారు ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు పెట్టడం ఎంతో ఆదర్శనీయం అన్నారు ఇవి పేద విద్యార్థుల పై చదువులకు ఇటువంటి బహుమతులు దోహదపడతాయని విద్యార్థులు మంచిర్యాంకు సాధించడానికి ప్రేరేపిస్తాయని ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ప్రతినిధి రాజ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ కోట రాజ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్

**- బాగ చదవండి 2.2 కోట్లు నగదు పొందండి**

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన**

మల్హర్, ఫిబ్రవరి 04 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అందజేయనున్న బహుమతుల పై స్థానిక ఎంపీడీఓ క్రాంతి కుమార్, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు తో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను సాధించి విజేతలుగా నిలువాలని తెలిపారు. విద్యార్థులకు చదువు పై మరింత ప్రోత్సహించి వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గ నిర్దేశం చేసేందుకే శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గొప్ప యజ్ఞంలా ఈ కార్యక్రమం తలపెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత మార్కులతో మొట్టమొదటి స్థానాన్ని పొందిన వారికి రూ. 5 లక్షల నగదు బహుమానం, రెండవ స్థానాన్ని పొందిన వారికి రూ. 3 లక్షల నగదు, ప్రతి జిల్లా టాపర్ కు రూ. 2 లక్షల నగదును 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష నగదు బహుమానం, 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని పొందిన ప్రతి విద్యార్థికి రూ. 10 వేల నగదు బహుమానం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ కట్టె సాగర్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ గాదె ప్రసాద్, తోట వెంకటస్వామి, ఎక్సిక్యూటివ్ మౌనికర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం.

గంభీరావుపేట ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము ను డిపార్ట్మెంట్ ఆఫ్ జువాలజీ డాక్టర్. కె. వి. బిక్షమయ్య ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన ప్రపంచ క్యాన్సర్ డే పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రపంచ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, క్యాన్సర్ రావడానికి గల కారణాలను, మరియు నివారణ చర్యలను వివరిస్తూ ముఖ్యంగా జీవనశైలిలో పాటించవలసిన నియమాల ద్వారా ఈ క్యాన్సర్ బారి నుండి మనం తప్పించుకోవచ్చని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ వై. ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె.శ్రావణ్ కుమార్,స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. ఆదివిష్ణు, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి. వాణి, శ్రీనివాస్ సుచరణ్, మనోహర్, కృష్ణ ప్రసాద్ మహేష్ దీపికా, భార్గవి, శంకర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సీఎం కప్ అసెంబ్లీ స్థాయి క్రీడా పోటీలు




**- 300 మందికి పైగా పాల్గొన్న విద్యార్థులు**

**- వివిధ క్రీడల్లో మండలాల ఆధిపత్యం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్ మండలాల భాగస్వామ్యంతో జరిగిన ఈ టోర్నమెంట్‌కు జిల్లా పరిషత్ హై స్కూల్ జడ్పీహెచ్ఎస్(బాయ్స్), జీడిమెట్ల ఆతిథ్యం ఇచ్చింది. ఈ క్రీడా పోటీల్లో ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, క్యారం బోర్డ్స, చెస్, బ్యాడ్మింటన్ వంటి విభాగాలను నిర్వహించగా, సుమారు 300 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు, జట్టు భావన, క్రమశిక్షణ స్పష్టంగా కనబడ్డాయి. కాగా పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి: ఖో-ఖో పోటీల్లో కుత్బుల్లాపూర్ మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. వాలీబాల్ బాలికల విభాగంలో కుత్బుల్లాపూర్ మండలం మొదటి స్థానం సాధించగా, వాలీబాల్ బాలుర విభాగంలో దుండిగల్ మండలం ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. కబడ్డీ బాలుర విభాగంలో బాచుపల్లి మండలం మొదటి స్థానాన్ని సాధించగా, కబడ్డీ బాలికల విభాగంలో కూడా బాచుపల్లి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ టోర్నమెంట్‌ను ఎంఈఓ జెమినీ కుమారి క్రీడల ఇన్‌చార్జిగా సమర్థవంతంగా పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ హై స్కూల్, జీడిమెట్ల హెడ్‌మాస్టర్ సుధాకర్, సీనియర్ క్రికెటర్ లక్ష్మీనాథ్ పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు. అలాగే స్థానిక పెద్దలు సిద్ది రాములు కూడా హాజరయ్యారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ క్రీడా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ అరుణ జ్యోతి (పీడీ)తో పాటు ఫిజికల్ డైరెక్టర్లు వినోద్, వెంకట్ నారాయణ, విజయ్ కుమార్, కవిత, రాధిక కీలక పాత్ర పోషించారు. నిర్వాహకుల కృషికి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## వాగ్దానాలు అమలులో
# ప్రభుత్వం విఫలం
**-జూలకంటి.**

### అక్రమ అరెస్టులను ఖండించాలి...సిద్ధార్థ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4(విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. బుధవారం నాడు స్థానిక 17వ వార్డ్ సీపీఎం, టీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిద్ధార్థతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరించిందని వారి అవసరాలను తీర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ తో సిపిఎం కలిసి ఎన్నికలలో నిలబడిందని ప్రజలు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఓట్లు వెయ్యనున్నట్లు తెలిపారు. 17వ వార్డు నుండి పోటీ చేస్తున్న మధులత పోరాటాల కుటుంబం నుంచి వచ్చిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత మల్లు స్వరాజ్యం వెంకట నరసింహారెడ్డి కుటుంబానికి చెందిన వ్యక్తిని అని తెలిపారు. ఆ కుటుంబానికి పోరాటాలు క్రొత్త కాదని ఎన్నికల్లో వారిని గెలిపిస్తే వార్డు సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు. బి ఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ పార్టీకి చెందిన వారిని సీఎం వస్తునడన్న నేపంతో ఆక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం బిఆర్ఎస్ పార్టీలు కలిసి ఎన్నికలలో పోటీ చేయటాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని వారు తెలిపారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం సిపిఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డులో ప్రదర్శన నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. వార్డులో ఇప్పటికి గెలిచే వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, జగదీశ్ చంద్ర, మంగారెడ్డి వరలక్ష్మి, రమేష్, వంశీ రెడ్డి, పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ రెడ్డి లింగారెడ్డి నారాయణరెడ్డి సత్యనారాయణ వాసు సురేష్ లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి



నేలకొండపల్లి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ బాన్ (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉ న్నారు. మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడిఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం కు గురై బాధపడుతూ మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.

# బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం.

### ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్......
### 19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యం
### జోస్యం చెప్పిన బాలరాజ్......

బాన్సువాడ ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ బుధవారం జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా బాలరాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరినట్లు వస్తున్న వార్తలు అవాస్తవ మన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం గాని ఏ ఇతర గుర్తింపు లేని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 19 స్థానాల్లో విజయం సాధించడం తథ్యమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరుగుతుందని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం, బాన్సువాడ నియోజకవర్గం పోచారం నాయకత్వం లో బాన్సువాడ మరింత అభివృద్ధి చెందడం జరుగుతుందని ఇప్పటికే బాన్సువాడ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని ఇంకా బాన్సువాడ మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పం తో పోచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దృఢ సంకల్పంతో అభివృద్ధి లక్ష్యంగా బాన్సువాడ మున్సిపల్ పరిధి లోని ప్రజలను ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏరువాల కృష్ణారెడ్డి, జంగం గంగాధర్, కూనిపూర్ రాజిరెడ్డి, ఎజాజ్, కొర్ల పోతిరెడ్డి, నందకిషోర్, గౌస్, నాయకులు పాల్గొన్నారు.

## బోధన్ ఎ.సి.పి కార్యాలయాన్ని పర్యవేక్షించిన సీపీ...

బోధన్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బుధవారం బోధన్ పట్టణంలోని ఎ.సి.పి కార్యాలయాన్ని పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ పోలింగ్ స్టేషన్కు సిబ్బంది కనీస వసతులు కల్పించే విధంగా చూడాలన్నారు. ఎ.సి.పి కార్యాలయంలోని రికార్డులు, అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులపై వివులంగా తనిఖీలు చేసి ప్రతీ కేసుకి ఒక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఏర్పాటు చేసి నాణ్యమైన ధర్యాప్తు చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రతీ దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేసి ఫిర్యాదు దారునికి ఒక కాపీ ఇచ్చి సంతకం తీసుకోవాలని,అలానే సంబంధిత రిజిస్టర్లో కూడా నమోదు చేయాలన్నారు. సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాలలు, కళాశాలలో సోషల్ మీడియా ద్వారా సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలు తీర్చేవిధంగా పనిచేయాలని,సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయం బలపర్చుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రధాన ప్రదేశాల్లో నిరంతరం పర్యవేక్షించాలని, రోడ్ ప్రమాదాల నివారణకు అవగాహణ కార్యక్రమాలు,యువతలో ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. సబ్ డివిజన్ లోని అన్నీ పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఎప్పుడు హెడ్ క్వార్టర్స్ యందు అందుబాటులో ఉండాలని , ప్రతీ 6 నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేసుకోవాలని,ద్విచక్రవాహనం నడిపే సమయంలో హెల్మేట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. బోధన్ ఎ.సి.పి.పి.శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ.వెంకట్ నారాయణ, రూరల్ సి.ఐ డి.విజయ్ బాబు, రుద్రూర్ సి.ఐ.ఆర్.కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం లో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

నేలకొండపల్లి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు ఆదేశించారు. మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని సూచించారు. పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యచరణ ను రూపొందిచినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయం గడువు దగ్గరకు వస్తున్నందున్న విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా వారిలో



చైతన్యం నింపాలని సూచించారు. టీశాట్ తరగతులు పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్, ఉపాధ్యాయురాలు సత్యవతి లు ఉన్నారు.

## ధరణి కాలనీ నూతన అసోసియేషన్ సభ్యులకు ఘన సన్మానం

### ముఖ్య అతిధిగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

బోడుప్పల్,ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీలో నూతన అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్షుడిగా చింతం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా బీమిడి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గుగులోతు చంద్రశేఖర్ గెలుపొందారు.ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులను మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, 3వ డివిజన్ అధ్యక్షుడు కోనేటి వెంకట్, సత్యనారాయణపురం మాజీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో



నూతన అసోసియేషన్ సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మంచాల ప్రకాష్, క్రిష్ణా రెడ్డి,కాలనీవాసులు దూడల యాదగిరి, కారుపోతుల శేఖర్, లింగాల శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, మాటూరి విష్ణు, జగతి శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, యాదవ రెడ్డి, జితేందర్ నాయక్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్


**- మల్లంపేటలో పారిశుద్ధ్య పనులపై డీసీ వెంకటేశ్వర్ నాయక్ పర్యవేక్షణ**

**- డోర్ టు డోర్ చెత్త వేరు చేయాలంటూ ప్రజలకు అవగాహన**

**-- జడ్.పి.హెచ్.ఎస్ గాగిలాపూర్ విద్యార్థులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక బోధన**

దుండిగల్, జనవరి 4 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ పరిధిలో చేపట్టిన స్పెషల్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ మల్లంపేట ప్రాంతంలో పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలు తీరును పరిశీలిస్తూ, డోర్ టు డోర్ నుండి సేకరించే చెత్తను తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమని పేర్కొన్న డీసీ వెంకటేశ్వర్ నాయక్, ప్రజల సహకారం లేకుండా పారిశుద్ధ్య లక్ష్యాలు సాధ్యం కావని అన్నారు. చెత్త వేరు చేయడం ద్వారా రీసైక్లింగ్ సులభమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు ఇది దోహదపడుతుందని వివరించారు. అదే విధంగా జడ్పీహెచ్ఎస్ గాగిలాపూర్ పాఠశాలలో విద్యార్థులకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నతనంలోనే పరిశుభ్రత అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్తులో సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్‌తో పాటు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్ గా ఏకగ్రీవం



- వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు.

కోదాడ, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): కోదాడ మున్సిపాలిటీ 35 వ వార్డు కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వారి నివాసంలో వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు కలిసి మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం శాసనసభ్యురాలు నలమాల ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆకాక్షించారు. ఈసందర్భంగా వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులుని యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, గుండ్లపల్లి వెంకన్న, దాములూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా దూసుకుపోతున్న బండి పుష్ప



ఇంటింటి ప్రచారం నిర్వహించిన బండి పుష్ప

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 4: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బండి పుష్ప పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బండి పుష్ప మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమములో పనిచేశానని ఎన్నో నిర్బంధాలు కేసులు ఎదుర్కొన్నామన్నారు. 16 సంవత్సరాల తర్వాత నాకు 19 వార్డులో పోటీ చేసే అవకాశం వచ్చిందని నేను వార్డులో స్థానికురాలై ఉండడం వార్డులో ప్రతి ఒక్కరితో పరిచయం ఉండడం వాటి సమస్యలపై అవగాహన ఉందన్నారు. గతంలో టిఆర్ఎస్ వార్డు కౌన్సిలర్ గా బొజ్జ హరీష్ ఎంతో అభివృద్ధి పని వార్డును ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రధాన సమస్య మురికి కాలువలు నిర్మించడం స్ట్రీట్ లైట్లు సందేశం లాంటి సమస్యలపై చర్యలు తీసుకోవడంతో పాటు వార్డులో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పాలన రెండేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. బుధవారం రోజున 19వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ తరఫున వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## 34వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- గంధం శ్రావణి యాదగిరిని గెలిపించాలి.**

**- చింతాబాబు మాదిగ ఘాటు పిలుపు.**

కోదాడ, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణంలోని గాంధీనగర్ 34వ వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, పార్టీ అభ్యర్థి గంధం శ్రావణి యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ ఘాటు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన, దళిత వర్గాల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం నిలదీసే నాయకత్వం గంధం శ్రావణి యాదగిరికి ఉందని, వార్డు అభివృద్ధి ఆమె చేతుల్లోనే సురక్షితమని పేర్కొన్నారు. 34వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే శక్తి ఆమెకే ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా యువసేన అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక పాలనకు తగిన గుణపాఠం చెప్పే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయమే ప్రజల గెలుపు అని, ఎమ్మార్పీఎస్ యువత కాంగ్రెస్‌కు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పిడమర్తి బాబురావు మాదిగ మాట్లాడుతూ... దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. 34వ వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని... కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు సమిష్టిగా పనిచేయాలని నినాదాలు చేశారు. కోదాడ రాజకీయ వాతావరణం వేడెక్కిందని, గాంధీనగర్ 34వ వార్డు ఫలితం కాంగ్రెస్‌కే అనుకూలంగా మారుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 12వ సమ్మెతో కార్మిక వర్గ ప్రభంజనం చాటుదాం

**- రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

**- సమ్మె గోడ పత్రిక విడుదల**



షాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి నెల 12 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లు లా రద్దు కై ఫిబ్రవరి లో జరబోయే సర్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం అని కార్మికులకు పిలుపు నిచ్చారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లు 1.వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేతలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులు బాటు ఉంది. ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు చేస్తున్నారు. 2. పారిశ్రామిక సంబంధాల కోడ్ అనగా కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం. 3. సామాజిక భద్రత కోడ్ 2020, అసంఘటిత కార్మికుల ద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం 4. వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్, కార్మికుల కొరకు 4 కోట్ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన కోడ్ల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చెయ్యడం, లే ఆఫ్ చెయ్యడం, సరైన రక్షణ సౌకర్యాలు లేకపోవడం లాంటివి చట్టం లో ఉన్నాయి. వికసిత్ భారత్– జిరామ్ జి" చట్టాన్ని రద్దు చేయాలి: వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం –2005" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సం॥రంలో 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి. దేశంలో మొత్తం వ్యయంలో 90శాతం కేంద్రం 10శాతం రాష్ట్రాలు భరించాలని, వెంటనే కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే నూతన చట్టాలను రద్దు చెయ్యాలని లేని పక్షం లో దేశం లోని కార్మిక, కర్షక ఐక్యత తో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వర్ల సత్యనారాయణ, కే చందు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, రఘురాం, రుక్కయ్య, మధు, నారాయణ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే సిఎం కప్

మల్హర్, ఫిబ్రవరి 04 విజన్ ఆంధ్ర : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీఓ క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఉన్నత పాఠశాలలో సిఎం కప్ 2026 మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. క్లస్టర్ లెవల్ పోటీలలో గెలుపొందిన వారితో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, ఎంఈఓ లక్ష్మణ్ రావు, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు సందర్భంగా క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశం.

**జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర.**

**ఎన్నికలు అక్రమల కు చోటు లేకుండా భద్రత ఏర్పాట్లు.....**

**స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ధ్యేయం.......**

**బాన్సువాడ బిచ్కుంద పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్పీ.....**



బాన్సువాడ ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర). మున్సిపల్ ఎన్నికల సన్నద్ధంపై క్షేత్రస్థాయిలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎం .రాజేష్ చంద్ర. బాన్సువాడ, బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై క్షేత్రస్థాయిలో సమీక్ష అక్రమాలకు చోటులేని ఎన్నికల కోసం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పారదర్శక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులకు దిశా నిర్దేశం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ధ్యేయం జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణం లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యన జరిపేందుకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ చర్యలు తీసుకుంటున్నారు. బాన్సువాడ బిచ్కుంద పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సందర్శించి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పై యస్ఐ, సి.ఐ, డియస్పి అధికారుల తో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి కావున ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఎటువంటి ఆటంకాలు, ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధముగా పోలీసు యంత్రాంగం అంకితభావంతో పనిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని, ముఖ్యం గా సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బలగాల ద్వారా భద్రత ఏర్పాట్లు చేయాలని బాన్సువాడ డిఎస్పీ కి సూచించడం జరిగింది. క్షేత్రస్థాయి లో ఏర్పాట్లను పర్యవేక్షించడం తో పాటు ప్రతీ పోలీసు సిబ్బందితో మాట్లాడడం జరిగింది. ప్రజల తో సమన్వయం చేసుకుంటూ వారి లో మరింత భద్రతా భావాన్ని పెంపొందించాల ని సూచించారు. ఎన్నికలు సజావు గా సాగేందుకు అవసరమైన అన్ని సాంకేతిక భద్రతా వనరులను సమకూర్చు కోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల పారదర్శకతను దెబ్బతీసే ఏ ప్రయత్నాన్ని అయినా సహించేది లేదని బాన్సువాడ బిచ్కుంద ప్రాంతాల్లో అక్రమ మద్యం, నగదు పంపిణీ వంటి కార్యకలాపాలకు పాల్పడే వారి పై ఉ క్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణ కోసం నిరంతర తనిఖీలు చేపట్టాలని, ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన హెచ్చరికలు జారీచేశారు. ప్రజలందరూ ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా, ధైర్యం గా ఓటు వేయాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. శాంతియుత, నిష్పక్షపాత పారదర్శక వాతావరణం లో ఎన్నికల నిర్వహణనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో అవసమగు అన్ని బందోబస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల విజయవంతానికి తోడ్పడాలన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ తెలిపారు.

# చిరు వ్యాపారులపై హైడ్రా దౌర్జన్యం సరికాదు

**- ప్రత్యామ్నాయం చూపకుండా తొలగింపులు అన్యాయం**

**- సిఐటీయు బాచుపల్లి మండల కమిటీ ఆగ్రహం**

బాచుపల్లి, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): అంబీర్ చెరువు పరిసరాల్లో చిన్నచిన్న కొట్లు ఏర్పాటు చేసుకొని జీవన ఉపాధి కోసం మాంసం, చేపలు, రొయ్యలు విక్రయించుకుంటూ జీవిస్తున్న చిరు వ్యాపారులపై హైడ్రా అధికారులు దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని సిఐటీయు బాచుపల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సిఐటీయు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, రోడ్డు పక్కన వ్యాపారం వల్ల ఇబ్బందులు ఉంటే చెరువు పక్కనే ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అకస్మాత్తుగా తొలగించడం సరికాదన్నారు. చిరు వ్యాపారులను అక్కడి నుంచి తరిమివేస్తే వారి కుటుంబాల జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేస్తూ, తమ ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా కుటుంబాల పోషణ కోసం కష్టపడుతున్న కార్మికులకు అండగా నిలవాల్సిన హైడ్రా అధికారులు, దౌర్జన్యానికి పాల్పడటం అన్యాయమన్నారు. కార్మికుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను చిరు వ్యాపారులకు కేటాయించి వారి జీవనోపాధిని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, హైడ్రా అధికారులను సిఐటీయు డిమాండ్ చేసింది. అలాగే వ్యాపారాల ద్వారా వచ్చే వ్యర్థాలను చెరువులో పడవేయకుండా తగిన విధంగా నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరింది. చిరు వ్యాపారులపై జరుగుతున్న అన్యాయాలను తక్షణమే నిలిపివేసి, వారిని ఆదుకునే చర్యలు చేపట్టాలని సిఐటీయు బాచుపల్లి మండల కమిటీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



**- 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుగ్లోత్ రమేష్**

గజ్వేల్, 04 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు (పల్లెపహాడ్)లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుగ్లోత్ రమేష్ బుధవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుగ్లోత్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఉద్ఘాటించారు. ముఖ్యంగా 8వ వార్డు (పల్లెపహాడ్) అనేది ముంపు గ్రామం అని, ఇక్కడ సర్వం కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కష్టాలు తనకు తెలుసని, ఈ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి సమస్యను తన సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలకు తాను 24 గంటలూ అందుబాటులో ఉంటానని, ప్రధానంగా సిసి రోడ్లు, మంచినీటి సమస్య, వృద్ధాప్య పింఛన్లు, మరియు రేషన్ కార్డుల వంటి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. అలాగే, ఇప్పటివరకు ప్యాకేజీలు రాని నిర్వాసితులకు న్యాయం జరిగేలా, వారికి ప్యాకేజీలు వచ్చేలా పోరాడుతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమేష్ యాదవ్, బాబు, కరుణాకర్, ఆంజనేయులు, భూపాల్, దేవేందర్, బిక్షపతి, రాజు, రాములు మరియు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**- డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి**

గజ్వేల్, 04 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొండల్ రెడ్డి విజయానికి మద్దతుగా, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉ న్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే 5 గ్యారెంటీలను అమలు చేసిందని, మిగిలిన ఒక గ్యారెంటీని మున్సిపల్ ఎన్నికల అనంతరం అమలు చేస్తారన్నారు. ముఖ్యంగా ప్రజా పాలనలో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఈ ఘనత అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. 20వ వార్డు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి కొండల్ రెడ్డిని చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేనుపరామర్శించిన మంత్రి అజారుద్దీన్



బాన్సువాడ ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర). మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డిని బుధవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ పరామర్శించారు. ఈ మధ్య కాలం లో చిన్న సర్జరీ కావడం జరిగింది. ఏనుగు రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి అజారుద్దీన్. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంజద్ ఖాన్, తదితరులు ఉన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ధాత

బీర్కూర్ జనవరి 04 (విజన్ ఆంధ్ర): బీర్కూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహం గ్రామస్తుల అభిప్రాయం మేరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బీర్కూర్ గ్రామ యూత్ ఐకాన్ మియాపురం శశికాంత్ కు ఫోన్ లో మాట్లాడి శివాజీ విగ్రహం కు ఎంత ఖర్చైనా తన సొంత ఖర్చులతో నిర్మాణం చేసి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని మియాపురం శశాంక్ గ్రామస్తులకు కార్యకర్తలకు సమాచారం అందించడంతో బీర్కూర్ గ్రామ ప్రజలు కార్యకర్తలు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి

- వచ్చే బడ్జెట్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం..
- 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా నిధులు విడుదల
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదు బస్సులకు ఓనర్లను చేస్తాం
- బి ఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- మిర్యాలగూడ సభలో సి ఎం రేవంత్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 04,( విజన్ ఆంధ్ర) : అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతున్నామని తెలివైన పట్టణ ప్రజలు అభివృద్ధికి అండగా నిలిచేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని గూడూరు వద్ద ఏర్పాటుచేసిన ప్రజా పాలన – ప్రగతి బాట బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిగా మిర్యాలగూడ వేదికగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా 200 కోట్ల వ్యయంతో మిర్యాలగూడలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం చేసిన పాలన లోపాలను, అవినీతినిఎండగడుతూనే ప్రభుత్వం అమలు చేసిన, రాబోయే రోజుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులను వివరించారు. రాబోయే ఏప్రిల్ నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందని,మొదటి నమరం మిర్యాలగూడ నుండిప్రారంభమైందన్నారు.గత రెండేళ్లలో పేదలు, గిరిజన , బడుగు, బలహీన వర్గాలు ,మహిళలు ,యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని 10 సంవత్సరాలు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అంతకుముందు ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్లకు అమ్ముకోనడమే కాకుండా, పశువుల దానాకు పనికి వచ్చేదన్నారు.సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నాయన్నారు. గృహజ్యోతి కింద వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ గా మారిందన్నారు.అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ అని అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయన్నారు. ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్లులు కలిగిన ప్రాంతంగా మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయలు ఇచ్చామని, రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6,000 చొప్పున ఒకేరోజు 9,000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తామన్నారు. దేశంలోనే లక్ష పదివేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, దానితోపాటు స్వయం సహాయక సంఘాల మహిళలను వెయ్యి బస్సులకు యజమానులను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దన్నారు.ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అందిస్తున్నామన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒక్కోటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని,ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామన్నారు. గతం ప్రభుత్వం ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.తమ ప్రభుత్వం మొదటి విడతలోనే నియోజకవర్గానికి 22,500 కోట్ల తో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతున్నారని ఏప్రిల్ లో నూతన బడ్జెట్ లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యతతీసుకుంటు న్నామన్నారు. రాష్ట్రం లోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను,2 ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామన్నారు.70 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించా మన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ లలో అభివృద్ధి కోసం 17,472 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని,ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2,028 కోట్లు ఖర్చు చేశామన్నారు.భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అలా జరగాలంటే స్థానికంగా కాంగ్రెస్ కౌన్సిలర్లు,కార్పొరేటర్లు ఉండాలని కాబట్టి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడారు. సభాధ్యక్షుడు మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ అభివృద్ధికి నూతన మంజూరీలకు పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు.ఈకార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,తదితరులు ఉన్నారు.

## జీవనోపాధి కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన కార్మికుడు



ములుగు 4 ఫిబ్రవరి 2026 విజన్ ఆంధ్ర: ములుగు మండలం బస్వాపూర్ గ్రామ శివారులోని జీఎంఆర్ రాక్ సాండ్ క్వారీలో పనిచేస్తున్న లేబర్ దంబర్ సంటూ (35) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఒరిస్సా రాష్ట్రం కలహండి జిల్లా దంసూరి గ్రామానికి చెందిన దంబర్ సంటూ గత ఐదేళ్లగా తెలంగాణలో జీవనోపాధి కోసం పనిచేస్తున్నాడు. ఈరోజు ఉదయం క్వారీలో పని చేస్తున్న సమయంలో కాలు జారి క్వారీ పై నుంచి కిందపడి బండరాళ్లపై పడటంతో తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు ఎస్సై వి.రఘుపతి తెలిపారు.

## డెకరేషన్, లైటింగ్ సౌండ్ సిస్టం యూనియన్ ఎన్నిక

### అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి

టేకులపల్లి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 04: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం యూనియన్ ను ఏకగ్రీవంగా బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. డెకరేషన్ యూనియన్ లో 38మంది సభ్యులు సమావేశంలో ఏర్పాటు చేసుకున్నారు. డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి, ఉపాధ్యక్షుడు గుగులోత్ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈసం రాజేష్, కార్యదర్శి భూక్య కిషన్, కోశాధికారి ఊకే లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు .జాల మురళి, నల్లమాస శంకర్ గౌడ్, ధరవత్ లాలు, మాదే అనిల్ కుమార్, సిలివేరు శ్రీనివాస్, ధరవత్ సురేష్, భూక్య వెంకీ,కుమార్, దొడ్డ వెంకటేశ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### కాంగ్రెస్ నేతల తాట తీస్తాం: నందగిరి సతీష్ హెచ్చరిక

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన పార్టీ నాయకులు బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ బస్ స్టాప్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలను దహనం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన--బీజేపీ స్నేహపూర్వకంగా పోటీ చేస్తున్న నేపథ్యంలో, జనసేన అధినేతపై కాంగ్రెస్ నాయకులు అవాంఛనీయ వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని నిరసనకారులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు, రాష్ట్ర యువజన నాయకులు నందగిరి సతీష్ మాట్లాడుతూ,"కాంగ్రెస్ పార్టీ తన పుట్టుక, రాజకీయ జీవితం ఏ స్థితిలో ఉందో ముందుగా ఆలోచించుకోవాలి అన్నారు. మా నాయకుడు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్‌లో కేవలం ఒక బొమ్మ మాత్రమే అని పేర్కొన్నారు. మరోసారి పవన్ కళ్యాణ్‌పై తప్పుగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, రాజకీయ నిజాయితీని చూసి ప్రజలు ఆదరిస్తున్నారని, అదే భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలను ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవన్ వడ్లకొండ, కార్మిక నాయకులు దారపు దుర్గాప్రసాద్, రుంకు సాయికృష్ణ, కృష్ణ తేజ, సంపంగి నాగరాజు, వెంకటేష్, శశిధర్, రామ్ రెడ్డి, మల్లేష్ నాయక్, అశోక్, విజయ్ రాజ్, శ్రీరాములు, రాజు, గణేష్, హరీష్, ప్రవీణ్ తదితర స్థానిక జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కారు స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ పార్టీ గులాబీ దళం

### 13వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి సీఎం సురేష్

అలంపూర్ ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో అయిజ మున్సిపాలిటీ ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు. మున్సిపాలిటీ ఎలక్షన్ల సన్నాహాల్లో పార్టీ కార్యకర్తలు వార్డులతో జోరుగా ప్రచారం. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు,ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు సూచన మేరకు బుధవారం 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సీఎం సురేష్ పార్టీ కార్యకర్తలతో కలిసి 13వ వార్డులో ఇంటింటికి తిరిగి గడపగడపకు కారు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. అయిజ మున్సిపాలిటీ ప్రాంతాల్లో పార్టీ నాయకులు వేగవంతమైన కార్యక్రమాలతో ప్రజల మద్దతు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ వార్డు పెద్దలు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY







## ఉమ్మడి వరంగల్ జిల్లా

గురువారం,ఫిబ్రవరి 5 - 2025

# మునిసిపల్ ఎన్నికల వేళ పార్టీల జోరు



-ఓటర్లను కలిసేందుకు గడపగడపకు అభ్యర్థులు

-క్షేత్రస్థాయిలో పార్టీల ముఖ్యనేతల కార్నర్ మీటింగ్స్

-తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రంగంలోకి దిగిన ఎమ్మెల్యేలు ఎంపీలు, ఎమ్మెల్సీలు, అగ్రనేతలు

- 8న భూపాలపల్లికి సీఎం రాక

## పోలింగ్ సిబ్బందితో..
# రెండో ర్యాండమైజేషన్ పూర్తి



- కలెక్టర్ సత్యశారద

-ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## నిర్దేశిత గడువలో ..
# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

- ట్యాంక్ బండ్‌పై కొనసాగుతున్న పనుల పరిశీలన



# మునిసిపల్ ఎన్నికల వేళ.. పార్టీల జోరు..

" ఓటర్లను కలిసేందుకు గడపగడపకు అభ్యర్థులు


" క్షేత్రస్థాయిలో పార్టీల ముఖ్య నేతల కార్నర్ మీటింగ్స్

" తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇంఛార్జీలు

రంగంలోకి దిగిన ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలు

" 8న భూపాలపల్లికి సీఎం రేవంత్ రాక

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర) :** మునిసిపల్ ఎన్నికలకు మరో వారం రోజులు మాత్రమే గడువున్నందున అన్ని పార్టీలు ప్రచారంలో స్పీడ్ పెంచాయి. పార్టీ గుర్తులతో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎలాగైనా తమ సత్తా చాటాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ మద్దతుదారుల తరపున ప్రచారాలను ముమ్మరం చేశాయి. పార్టీ ముఖ్యనేతలు రంగంలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. స్థానికంగా ప్రచార బాధ్యతలను ఇంచార్జులకు అప్పగించారు. ఇప్పటికే పోటీ చేస్తున్న అభ్యర్థులు పూర్తిగా ప్రజా క్షేత్రంలోనే గడుపుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లతో మిలాఖత్ అవుతున్నారు. తమ పార్టీ గెలువడంద్వారా ఒనగూరే ప్రయోజనాలను వివరిస్తున్నారు. మందీ మార్బలంతో వార్డుల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. 'అధికార పార్టీకి ఓటేద్దాం – అభివృద్ధికి బాటలు వేద్దాం' అంటూ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుండగా 'అధైర్య పడొద్దు.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే' అంటూ బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. అయితే



అభివృద్ధిని కోరుకునేవారు బీజేపీకి ఓటు వేయాలంటూ ఆ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాగా ఈ నెల 11న మునిసిపాలిటీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

వరంగల్ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో అభ్యర్థుల ఖరారు ప్రక్రియ పూర్తయ్యింది. బుధవారం నుంచి వార్డులు, డివిజన్లలో మైకుల హోరు, పార్టీ జెండాల సందడి మొదలైంది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తమ ప్రచారానికి పదును పెడుతూ, ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 27న నోటిఫికేషన్ విడుదల చేయగా, నామినేషన్ల పరిశీ లన, ఉపసంహరణ ప్రక్రియ మంగళ వారంతో ముగిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో గల మొత్తం 260 వార్డులకు గాను 1072 మంది అభ్యర్థులు తుది బరిలో నిలిచారు. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు 'బీ-ఫామ్'లు అందజేయడంతో పాటు, స్వతంత్రులకు గుర్తులు కేటాయించడంతో ఎన్నికల చిత్రంపై పూర్తి స్పష్టత వచ్చింది.

## -అగ్రనేతల ప్రచార హోరు..

తమ పార్టీ అభ్యర్థుల గెలుపు గుర్రాలు ఎక్కించేం దుకు రాష్ట్ర స్థాయి నేతలు సైతం ప్రచార బాట పట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నల్గొండ జిల్లా నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ నెల 8వ తేదీన ఆయన భూపాలపల్లి జిల్లాలో పర్యటించి, కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు, అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన

నితిన్ నబిన్ తొలిసారి రాష్ట్రానికి వచ్చి మహబూబ్ నగర్ వేదికగా శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. బీఆర్ఎస్ తరపున బుధవారం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలో విస్తృత ప్రచారం నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వర్ధన్నపేటలో అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేపట్టి వ్యూహాలు రచిస్తున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జి నాగుర్ల వెంకటేశ్వరరావు కూడా తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు.

## - క్లీనర్స్ స్వీప్ పై గురి

స్థానిక ఎమ్మెల్యేలు తమ తమ మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా రంగంలోకి దిగారు. పర కాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి, భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేటలో కేఆర్ నాగరాజు, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి స్వయంగా కార్నర్ మీటింగ్లలో పాల్గొంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, అభివృద్ధికి పట్టం కట్టాలని కోరుతున్నారు. ఏఐసీసీ కార్యదర్శి, బుధవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాలలో, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వర్ధన్నపేటలో జరిగిన కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. మరోవారం రోజులే సమయం ఉండటంతో అభ్యర్థులు రాత్రింబవళ్లు ప్రచారంలో మునిగిపోయారు. గెలుపు ఎవరిని వరిస్తుందో తెలియాలంటే ఫిబ్రవరి 13 వరకు వేచి చూడాల్సిందే. ఈనెల 11న పోలింగ్ జరగనుంది.

# తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** రానున్న వేసవిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మిషన్ భగీరథ నీటి సరఫరాపై ముందస్తు చర్యలపై జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ పిహెచ్సీలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర సంస్థల్లో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ లేని చోట్ల వివరాలను నివేదికల రూపంలో తక్షణమే అందించాలని అధికారులను ఆదేశించారు.వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి మండలంలో తాగునీటి వనరుల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించాలని, అవసరమైన చోట బోర్‌వెల్ మరమ్మత్తులు, మోటార్ల మార్పిడి, పైప్‌లైన్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు, పంప్ హౌసుల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా 8 రిజిస్టర్లు నిర్వహించాలని, గ్రామాల్లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ లేని ఇండ్లను గుర్తించి కనెక్షన్ ఇప్పించే బాధ్యతను సర్పంచ్‌లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ




గ్రామాల్లో నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు తగిన నీటి ట్యాంకులు ఏర్పాటు చేసే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ పూర్తి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు జనరల్ అబ్జర్వర్ ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలించి, పారదర్శకంగా నిర్వహించాల్సిన విధానాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధుల కోసం రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 400 మంది సిబ్బందిని కేటాయించారు. ఇందులో 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 240 మంది ఇతర పోలింగ్ అధికారులు ఉన్నారు. పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని విధులకు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, డీపీవో కల్పన, డీబీసీడీవో పుష్పలతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులో అభివృద్ధి పనులను పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల పరిశీలన....





**వరంగల్ టౌన్.ఫిబ్రవరి04( విజన్ ఆంధ్ర) :** నిర్దేశిత గడువులో ఫ్లోరింగ్, హార్టికల్చర్ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ భద్రకాళి బండ్ డి, ఇ జోన్ లలో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రెండు రోజుల్లో అట్టి పనులను పూర్తి చేయాలని, ఫ్లోరింగ్, హార్టికల్చర్ సంబంధిత పనులను త్వరితంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భద్రకాళి బండ్‌ను పరిశీలించిన కమిషనర్ వివిధ జోన్‌లలో నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రకాళి బండ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన సుచీర్ ఇండియా ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు బల్దియా ఈ ఈ లు రవికుమార్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నిల సమాచారాన్ని మీడియాకు అందజేయాలి

### మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డీపీఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌తో పాటు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించి, ఎంసీఎంసీ సెల్ విధుల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ఎన్నికల ప్రచార ప్రకటనలకు సమయానుకూలంగా అనుమతులు మంజూరు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రసారమయ్యే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమించే పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు మీడియా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీపీఆర్వో అయూబ్ అలీ, ఆర్డీవో సుమ, డీపీవో కల్పన, అదనపు పీఆర్వో ప్రేమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## మందుబాబుకు నెల రోజుల జైలు శిక్ష...

### ఓరుగల్లులో అరుదైన తీర్పు

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** మద్యం మత్తులో వాహనం నడుపుతూ 11 సార్లు పట్టుబడ్డ మందుబాబుకు 30 రోజుల జైలు శిక్షను విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పునిచ్చారు. ఓరుగల్లు మహా నగరంలో ఇప్పటి వరకు మూన్నాలుగు రోజులకు మించి జైలు శిక్షలకు మించి విధించలేదు.

వరంగల్ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా మందు బాబుకు 30 రోజుల జైలుశిక్ష పడింది. సంఘటన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెగ్యులర్ చెకింగ్ లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఇప్పటి వరకు 11వ సారి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డాడు. సదరు వాహనదారున్ని బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. సదరు బైక్ రైడర్ కు 30రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప తీర్పు నిచ్చారని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న తెలిపారు.



## గంజాయి పట్టివేత..!



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** వరంగల్ జిల్లాలోని ఖానాపురం మండల కేంద్రంలో గంజాయి పట్టుబడినట్లు సమాచారం. విశ్వాసనీయ సమాచారం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెంకి చెందిన ఇద్దరు యువకులు ద్వి చక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్నారు. మహబూబాబాద్ మీదుగా వయా నర్సంపేట ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ఖానాపురం పెట్రోల్ బంక్ దగ్గరలో పోలీసులకు పట్టుబడినట్లు తెలుస్తోంది. గంజాయిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి తరలిస్తున్నారు. దాదాపు 10 ప్యాకెట్లు ఉన్నట్లు తెలుస్తోంది. గంజాయి సుమారు 20 కిలోలు ఉన్నట్లు సమాచారం. ఇద్దరు యువకులు సహా బైక్, రెండు సెల్ ఫోన్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## వర్ధన్నపేట 4 వ వార్డు బీజేపీ అభ్యర్థి రజిత - రమేష్ గెలుపు కోసం ప్రచారం చేసిన బీజేపీ జిల్లా ఇంచార్జినాయకుడు జడ సతీష్



**వర్ధనపేట, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ):**వర్ధనపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 4 వ వార్డ్ ఇన్చార్జ్ జడ సతీష్ ఆధ్వర్యంలో అభ్యర్థి రజిత రమేష్ తరపున ప్రచారం జరిగింది కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని బీజేపీని బలపరిచిందిగా దుబ్బ తండా టికే తండా భవానికుంట తండా గ్రామాల ఓటర్లను అభ్యర్థించారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినటువంటి ఉచిత రేషన్ బియ్యం రైతుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆయుష్మాన్ భారత్ స్వచ్ భారత్ కళ్యాణ్ యోజన ముద్ర యోజన పలు రకాల పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గుజ్జ సత్యనారాయణ ముత్తిరెడ్డి కేశవరెడ్డి కుందూరు మహేందర్ రెడ్డి పంజా వెంకటేశ్వర్లు బూత్ కన్వీనర్ ఆంగోత దేవేందర్ భూక్య శ్రీనివాస్ నునా వత్ సుమన్ జాటోతు సుమన్ బాబూలాల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల అంతం అందరి బాధ్యత కావాలి

బాల్య వివాహారహిత తెలంగాణగా తీర్చిదిద్దాం
బాధ్యతలు తీర్చుకోవడం కాదు
బంగారు భవిష్యత్ నివ్వండి
పేగుబంధాన్ని భారంగా బావించొద్దు
వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర) :** బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ డా.కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని ఎత్తి చూపారు.చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. .బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

బాల్యాన్ని విషాధంగా మార్చొద్దని సూచించారు. మానిసిక పరిపక్వత చెందక ముందే బాల్య వివాహాలు చేసి చేతులు దులుపుకొనే అలవాట్లను మానుకోవాలన్నారు. పేగుబంధం తెంచుకొన్న పిల్లలను భారంగా భావిస్తూ బాల్య వివాహాలు చేసే సంస్కృతిని ఇకనైనా వీడాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ శిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.






# ఉత్కృష్ట పతకాన్ని అందుకున్న వెస్ట్ డీసీపీ...

**సేవలకు రాజ మహేంద్ర నాయక్ దక్కిన గౌరవం**

**డీసీపీకి ఉత్కృష్ట పతకాన్ని అందజేసిన వరంగల్ సీపీ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** పోలీస్ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కు కేంద్ర ప్రభుత్వం ఉత్కృష్ట పతకాన్ని ప్రకటించింది. బుధవారం పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా డిసిపి రాజమహేంద్ర నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కు అభినందనలు తెలియజేశారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు శాఖా పరమైన గుర్తింపుతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కూడా లభిస్తుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. 2010 సంవత్సరంలో డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరిన రాజమహేంద్ర నాయక్ నెల్లూరు జిల్లాలో చేరారు.ఆ తర్వాత వరంగల్ సిసిఎస్ ఏసీపీ గా, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డి.ఎస్పీగా పని చేశారు. 2017 లో అదనపు ఎస్పీగా పదోన్నతి ని పొందిన తర్వాత భూపాలపల్లి, ఇంటెలిజెన్స్ వింగ్ ల్లో పనిచేశారు. ఇక 2021లో ఎస్పీగా పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేసారు. ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వెస్ట్ జోన్ డీసీపీగా ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు రాజా మహేంద్ర నాయక్ పని చేసిన సమయంలో ఎన్నో కీలకమైన కేసులను పరిష్కరించి తన సమర్థతను, సామర్థ్యాన్ని నిరూపించు కొన్నారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పోలీస్ డిపార్ట్మెంట్ లో నిజాయితీగానే కాక నిష్పక్షపాతంగా పనిచేస్తూ గుర్తింపును పొందారు. ఈ సందర్భంగా వెస్ట్ జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది డీసీపీ రాజా మహేంద్ర నాయక్ కు అభినందనలు తెలిపారు

# పర్యావరణ పరిరక్షపై గళం

## వరంగల్ జిల్లాలో పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..

## పార్లమెంటులో వరంగల్ ఎంపీ కడియం కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు రవాణా, దానికి అనుబంధ లాజిస్టిక్స్ కారణంగా రహదారి, రైలు మార్గాల్లో కాలుష్యం పెరుగుతోందా? వరంగల్ జిల్లాపై దాని ప్రభావం ఏ మేరకు ఉందో అధ్యయనం చేశారా? దుమ్ము కాలుష్యం తగ్గించేందుకు, ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య ,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి గారు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్‌కు సమీపంలో ఉన్న బొగ్గు గనులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల టన్నుల బొగ్గును భూపాలపల్లి గనుల నుంచి ఉప్పల్ రైల్వే సైడింగ్‌కు రహదారి మార్గంలో టార్పాలిన్ కవర్లు వేసిన లారీల ద్వారా సుమారు 56 కిలోమీటర్ల మేర తరలిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ అనుమతుల నిబంధనలు, కేంద్ర పర్యావరణ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పర్యావరణ అనుసరణ నివేదికలు సమర్పిస్తున్నా మని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. బొగ్గు రవాణా కార ణంగా వరంగల్ ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు ఇవి సరిపోతాయా? అంటూ ఎంపీ డా.కడియం కావ్య గారు ప్రశ్నించారు. బొగ్గు లారీల వల్ల గ్రామాల గుండా దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. కేంద్రం చెబుతున్న నివేదికలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, కేవలం కాగితాలపై కాకుండా వాస్తవంగా దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు అమలు చేయాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు.

# సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

## కలెక్టర్ సత్యశారద




**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):** రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులతో సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2025న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.సామాజిక న్యాయం అనేది వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచే అలవాటుగా మారాలనే ఉద్దేశంతో ఈ రోజున పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

సామాజిక న్యాయానికి భంగం కలగకుండా ఉండేందుకే కమిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చట్టాలు న్యాయం జరిపించేందుకు ఉన్నప్పటికీ, పిల్లలు చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, పెద్దల పట్ల సామాజిక భద్రత కలిగి ఉండేలా విద్యా సంస్థల నుంచే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే కేసులు ఇటీవలి కాలంలో పెరుగు తున్నాయని, ఇవి కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో మార్పు వచ్చినప్పుడే తగ్గుతాయని అన్నారు. అందుకే సామాజిక న్యాయంతో పాటు సామాజిక భద్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


# మృతిరాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొంక రమేష్ తల్లి కొంగ రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.ఎమ్మెల్యే గారి వెంట వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, రామచంద్రరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

## పర్వతగిరి ఏడీఈ తిరుపతి



**పర్వతగిరి , ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి గ్రామం వినియోగదారులకు,

నేడు గురువారం 132ఖ౦ నెక్కొండ రూా వద్ద నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్తు అధికారి ఏడిఈ (ఆపరేషన్)పర్వతగిరి తెలియజేశారు.

**ప్రభావిత ప్రాంతాలు:**పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలు విద్యుత్ అంతరాయం సమయం:ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకుఈ సమయంలో వినియోగదారులందరూ సహకరించాలని వినమ్రంగా కోరడమైనదని ఏడిఈతిరుపతి(ఆపరేషన్) పర్వతగిరి తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి వలసల జోరు

## - బీఆర్ఎస్‌కు భారీ షాక్..

### 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఈగ దామోదర్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు అభ్యర్థి ఈగ దామోదర్ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజు ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా శివాలయంలో అభ్యర్థితో కలిసి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నాగరాజు నిర్వహించినారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈగ దామోదర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 11వార్డు అధ్యక్షుడు పులి సత్యనారాయణ, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చిదురాల రమేష్, ఎం.డి సోహెల్, పొడిశెట్టి రవిచందర్ తో తదితరులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి 11వ వార్డు అభ్యర్థి ఈగ దామోదర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుగువారం రోజున భక్తుల రద్దీ

### వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

**వరంగల్ / మేడారం ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర) :** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం సందర్భంగా బుధవారం వన దేవతల సన్నిధి భక్త జనసందోహంగా మారింది. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించి, వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో । ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి, పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరిచారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తొలుత జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వనదేవతలకు బంగారం, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అధిక మొత్తంలో తరలి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.





### నేడే హుండీల లెక్కింపు..

మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపును గురువారం ప్రారంభించనున్నారు. మేడారంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 787 హుండీలను ఆర్టీసీకి చెందిన కార్లోల్లో ఇప్పటికే హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపానికి తరలించారు. కొత్తగా ఏర్పాటు చేసిన మరో 40 హుండీలను కూడా తిరుగువారం అనంతరం హనుమకొండకు తరలించనున్నారు. దీంతో మొత్తం 827 హుండీలను లెక్కించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుల వివిధ హుండీలలోని నగదు, బంగారు, వెండి, విదేశీ కరెన్సీలను వేరే చేసే ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం నగదు లెక్కించి అక్కడే బ్యాంకులో డిపాజిట్ చేయనున్నారు. ఈ ఆదాయం నుంచి పూజారులకు ప్రభుత్వం వాటా ఇవ్వనున్నారు

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

### ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్



**పర్వతగిరి, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ) :** పర్వతగిరి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన పర్వతగిరి మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పర్వతగిరి ఎంపిడీఓ మాలోత్ శంకర్ నాయక్ , ఎంఈఓ బిక్షపతి , ఆర్ ఐ కస్న, పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్ , పర్వతగిరి సీ ఐ రాజగోపాల్ , పర్వతగిరి మండల సీఎం కప్ క్రీడల ఇంచార్జి పి. అనిల్ , వరంగల్ జిల్లా పీఈటి అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ మండల స్థాయి పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో



ఈ పోటీలను నిర్వహించినట్లు మండల స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపనున్నట్లు ప్రకటించారు.క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ అన్నారు.

ఈ సందర్భంగా ఎంఈఓ బిక్షపతి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పర్వతగిరి సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ క్రీడలు కేవలం విశ్రాంతి కొరకు మరియు మానసికొల్లాసం కొరకు మాత్రమే కాకుండా విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అవకాశాలను కూడా సృష్టిస్తాయని కాబట్టి క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులకు సంబంధిత క్రీడల్లో పోటీలు నిర్వహించి వారిని జిల్లా స్థాయికి ఎంపికలు చేయడం జరుగుతుందని పీడీ లు అనిల్ , వెంకటేశ్వర్లు తెలిపారు. క్రీడాకారుల ఎంపికలో పర్వతగిరి మండలంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పీడీ లు పిఈటీ లు పాషా, విజయలక్ష్మి, అపర్ణ, సురేష్, చందూలాల్, స్వప్న, స్రవంతి, వేణు, సురేష్, అశ్విని పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి బొంపెల్లి పరామర్శ

**పర్వతగిరి, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు ఏనుగల్లు గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ బిక్షపతి అత్తమ్మ మాసాని పెద్ద శాంతమ్మ అనారోగ్యంతో మరణించగా వారి పార్థదేహాన్ని సందర్శించి పూలమాలవేసి, అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన బిమల్ల చిత్తవులు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించి ఆర్థిక సాయం అందించినారు. ఈ కార్యక్రమంలో గడ్డం శంకరయ్య, సంపత్, తౌర్రి కుమారస్వామి, ఉడుతల కృష్ణ, మాసాని భాస్కర్, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వర్ధన్నపేట అభివృద్ధిని చూసి ఓటు వేయండి...

### ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4; ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట పట్టణ అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే జరిగిందని, ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట లోని 9, 10,11, వార్డులలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు.9 వ వార్డు కు చెందిన కాంగ్రెస్ నాయకురాలు పెద్ద బోయిన దేవేంద్ర, 11 వ వార్డుకు చెందినకాంగ్రెస్ నాయకులు సిలువేరు శ్రీధర్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వర్ధన్నపేట పట్టణంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో పాటు మాజీ తెలంగాణ రాష్ట్ర రహదారుల అభిరుద్ది సంస్థ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్,స్థానిక మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఏలెందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుళ్ళ. కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి , మాజీ వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ లు గుజ్జ గోపాల్ రావు , గుజ్జ సంపత్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.